



# రాయల్ జర్నలిజం

RNI : APBIL/2023/86665

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 223 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | గురువారం 12 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 223 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 12THUSDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00


## బుడమేరు గండ్లు పూడ్చటానికి ఒక యుద్ధమే చేశాం



ఏలూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి జిల్లాల పర్యటనకు వెళ్లారు. ఏలూరు జిల్లాలో వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన పరిశీలించారు. కొల్లేరు పరివాహక ప్రాంతాలను విహంగ వీక్షణం ద్వారా పరిశీలించారు. రోడ్డు మార్గంలో తమ్మిలేరు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరదలపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో ఎకరాకు రూ.10 వేలు పరిహారం చెల్లించనున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. గతంలో బుడమేరుకు గండ్లు పడితే వైకాపా ప్రభుత్వం పూడ్చలేదని సీఎం చంద్రబాబు విమర్శించారు. "వైకాపా పాలనలో బుడమేరును ఆక్రమణలకు గురి చేశారు. తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసి.. అక్రమ కట్టడాలకు అనుమతులిచ్చారు. తప్పుడు బిల్లులతో డబ్బును కాజేశారు. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలే ఎక్కువ నష్టపోతారు. మంత్రి నిమ్మల రామానాయుడు బుడమేరు వద్ద 5 రోజులు ఉండి గండ్లు పూడ్చారు కాబట్టే విజయవాడకు వరద తగ్గింది. ప్రకాశం బ్యారేజీ వద్ద పడవలు వదిలింది వైకాపాకు చెందిన వారే. పడవలు వదిలిపెట్టి తెలియనట్టు వ్యవహరిస్తున్నారు. అక్కడికి వచ్చినవి అక్రమ ఇసుక వ్యాపారం చేసిన పడవలే.

**విజయవాడలో సాధారణ పరిస్థితులకు 10 రోజులు పట్టింది**


నేరాలు చేసే వ్యక్తులు.. ప్రజా జీవితంలో ఉంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వైకాపా మొత్తం దోచేసింది. అప్పులు మిగిల్చారు.. వాటిని భర్తీ చేస్తున్నాం. ఖాళీ ఖజానాతో అభివృద్ధి ఆగిపోయింది. ప్రభుత్వం వద్ద డబ్బుల్లేవు.. అయినా నెట్టుకుంటూ వస్తున్నాం. కృష్ణా నదికి ఊహించని విధంగా వరద వచ్చింది. గత ప్రభుత్వ తప్పిదాలతో విజయవాడ అతలాకుతలమైంది. దీంతో బుడమేరుకు గండ్లు పడ్డాయి. తెదేపా హయాంలో మంజూరు చేసిన నిధులనూ పక్కన పెట్టారు. ఎక్కడా ఒక డ్రెయిన్, కాలువ తవ్విన పాపాన పోలేదు. గత ఐదేళ్ల దుర్మార్గ పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టాయి. పనిచేసే వ్యక్తులు పనిచేయడం మానేశారు. విజయవాడలో సాధారణ పరిస్థితులు రావడానికి 10 రోజులు పట్టింది. బుడమేరు గండ్లు పూడ్చటానికి ఒక యుద్ధమే చేశాం. ఆర్మీ వాళ్లే మావల్ల కాదని చేతులెత్తేశారు. మా మంత్రులు దగ్గరుండి గండ్లు పూడ్పించారు. ప్రకాశం బ్యారేజీ కొట్టుకుపోతే లంక గ్రామాలు ఏమైపోతాయి? అప్పుడు బాబాయిని చంపి నెపం నెట్టారు.. ఇప్పుడు బోట్లతో విధ్వంసం సృష్టించాలని కుట్ర పన్నారు. నేరాలు చేసే వారు ప్రజా జీవితంలో ఉంటే ఇలానే ఉంటుంది. నేరస్థులు రాజకీయ ముసుగు వేసుకున్నారు" అని చంద్రబాబు విమర్శించారు.

# అన్నమయ్య జిల్లాలో కరవు తీవ్రతను ప్రభుత్వం దాస్తోందా? వాస్తవాలు ఏమిటి?



- నిద్ర వ్యవస్థలో ప్రభుత్వం - విశ్రాంతి తీసుకుంటున్న ప్రతిపక్షం
- ప్రభుత్వానికి ప్రజలుకు వారధిగా ఉన్న ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా స్పందించాలి
- 5673 పల్లెలకు తక్షణం త్రాగునీరు అందించాలి
- జిల్లా మంత్రివర్యులు తక్షణ చర్యలకు ఆదేశించాలి
- మరమ్మతులకు గురైన జలాశయాలను వెంటనే మరమ్మతులు చేయించాలి

రాయల్ జర్నలిజం,సంబేపల్లి,సెప్టెంబర్ 11:రాయలసీమ నుంచి కర్నూలు , అనంతపురం , వైఎస్ఆర్ మరియు చిత్తూరు మునుపు జిల్లాలుగా కలిగి ఉన్నవి. వీటి నుంచి శ్రీ సత్యసాయి , నంద్యాల , అన్నమయ్య , తిరుపతి అనే నాలుగు కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి. 2021 జనాభా ప్రకారం అన్నమయ్య జిల్లా భౌగోళిక విస్తీర్ణం7951చదరపు కిలోమీటర్లు,రెవెన్యూ డివిజన్లు 3,అసెంబ్లీ నియోజ కవర్గాలు6,మం డలాలు30, మునిసిపాలిటీలు/ నగర పంచాయితీలు 3,మండల పరిషత్‌లు 30,గ్రామ పంచాయతీలు462,రెవెన్యూ గ్రామాలు 463,ముని సిపల్ వార్డులు68,పల్లెలు5673, ఇళ్లు419572,గ్రామ సచివాల యాలు419,వార్డు సచివాలయాలు82,2011 జనాభా లెక్కల ప్రకారం జనాభా పురుషులు8.53 లక్షలు,స్త్రీలు8.44 లక్షలు, ఎస్సీలు 2.30 లక్షలు,ఎస్టీలు0.62 లక్షలు ,మొత్తంజనాభా16.97 లక్షలు, అందులో అక్షరాస్యతా శాతం 64.53 నమోదు కాబడి ఉంది.ఇంతటి విశిష్టత కలిగిన అన్నమయ్య జిల్లాలో చిన్న పరిశ్రమ కూడా లేకపోవడం గమనార్హం.అన్నమయ్య జిల్లాలోని 30 మండలాలలో కరవు పరిస్థితి తీవ్రంగా ఉంది.ఉపాధి దొరక్కపోవడంతో, కరువు మండలాల నుంచి పలువురు దూర ప్రాంతాలకు వలస వెళున్నారు.తగినన్ని వానల్లేక రాయలసీమలోని వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ కార్యకలాపాలు నిలిచిపోయాయి. రైతులు అవస్థలు పడుతున్నారు. అదే అదునుగా చేసుకొని కొంత మంది జమీందారులు రైతుల నుంచి భూములు లాక్కుంటున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో వానాకాలం మొదటి నుంచే తాగునీటి ఎద్దడి మొదలైంది. ఆగస్టు మొదటి నాటికి పంట కాలం ముగుస్తుంది .నిబంధనల ప్రకారం ఆగస్టు ఆఖరు నాటికి తక్కువ వర్షపాతం నమోదైన ప్రాంతాలను కరవు మండలాలుగా ప్రకటించాల్సి ఉంటుంది. దానికి అనుగుణంగా కరవు సహాయ చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ఏపీ ప్రభుత్వం ఇంతవరకు కరువు మండలాలను ప్రకటించలేదు. అన్నమయ్య జిల్లాలోని 30 మండలాలలో తీవ్రకరవు సమస్య ఉన్నట్టు తెలుస్తుంది. రాయలసీమలో కరవు సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం విజయవాడలో భారీ వర్షాలను సహాయక చర్యలను చూపిస్తూ చేతులు దులుపుకుంటోందంటూ రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి. ఏపీలో మొత్తం మండలాల సంఖ్య 680. అందులోనీ అన్నమయ్య జిల్లాలో 30 మండలాలు కలిగి ఉన్నాయి.2024 నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా కరవు మండలాలు ప్రకటించాల్సిన పరిస్థితి వచ్చింది. చంద్రబాబునాయుడి పాలనలో కరవు సమస్య వస్తుందని పదే పదే విమర్శించిన వైసీపీ ప్రజలను గాలి వదిలేసి ఇప్పుడు విశ్రాంతి తీసుకుంటుంది. పాలనలో కూడా అలాంటి సమస్య ఉత్పన్నం కావడంతో రాజకీయంగానూ ఈ కరవు ప్రభావం ఉంటుందనే అభిప్రాయం వినిపిస్తోంది. అయినప్పటికీ అధికారిక జాబితాలో ఉన్న కరవు మండలాలు అరకొరగానే ఉన్నట్టు ఏపీ రైతు సంఘం అంటోంది. సెప్టెంబర్ నెలలో పంటకాలం దాటిపోయిన తర్వాత కురిసిన వర్షాలను కూడా లెక్కించి, కరవు మండలాల సంఖ్యలో కోత పెట్టాలనుకోవడం తగదని రైతు సంఘాలు ముందుగా హెచ్చరిస్తున్నారు.రాష్ట్రంలో రెండో వంతు మండలాల్లో దుర్భిక్షం ఉంది. పశుగ్రాసం లేక మూగజీవాలు మరీ ఇబ్బంది పడుతున్నాయి.పంటలు పండటం లేదు. కూలీలకు ఉపాధి లేదు. ప్రభుత్వం ప్రమాణాలను అనుసరించి కనీసం అన్నమయ్య జిల్లాలోని 30 మండలాలను తక్షణం కరవు జాబితాలో చేర్చాల్సి ఉంది. అందులో రెండో వంతు మండలాల కన్నెత్తి చూడకపోవడం విడ్డూరం. కరవు ఉందనే విషయాన్ని జర్నలిస్టులు మరియు రాజకీయ నాయకులు గుర్తించడానికి కూడా ఇంత ఆలస్యం చేస్తే ఇక ఆయా మండలాల్లో సహాయక చర్యలకు ప్రభుత్వం ఏమాత్రం సిద్దమవుతుందన్నది అంతుబట్టడం లేదు అంటూ అన్నమయ్య జిల్లా రైతులు వాపోతున్నారు.కరవు బాధితులను ఆదుకునేందుకు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని, గ్రామాలకు త్రాగునీరు అందించి మరియు ఉపాధి హామీ పథకాన్ని విస్తృతంగా అమలు చేయాలని వారు కోరారు.కరవు మండలాలుగా ప్రకటించిన తర్వాత ప్రభుత్వం పలు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా రైతులకు ప్రత్యామ్నాయ పంటలకు అనుగుణంగా సబ్సిడీపై విత్తనాలు, పశుగ్రాసం పంపిణీ, తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు, కరవు సహాయ నిధి పంపిణీ వంటి వివిధ రూపాల్లో స్పందించాలి.అన్ని పరిస్థితులను పరిశీలించి ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లాల్లో కరవు తీవ్రంగా ఉంది. భూగర్భ జలాలు భారీగా తగ్గిపోయాయి.ఆశించిన మేరకు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో సమస్య ఏర్పడింది. అందుకు తగ్గట్టుగానే ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా సహకారంతో ప్రభుత్వానికి విన్నవించి రాజకీయ వివక్ష లేకుండా రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ఒక అడుగు ముందుకేసి కరవు మండలాలు గుర్తించాలి. జిల్లా హెడ్ క్వార్టర్లో పరిశ్రమలు నెలకొల్పాలని, ముందస్తు చర్యలు తీసుకోవాలి, తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి, ప్రకృతి విపత్తుల్లోరైతాంగానికి (అన్నదాతకు) ప్రభుత్వం అండగా ఉండాలని కోరుచున్నారు.




## ఏపీ ఎక్సైజ్ శాఖలో 'సెబ్' రద్దు చేస్తూ డీజీపీ ఉత్తర్వులు



అమరావతి: వైకాపా హయాంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్)ను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.దీనికి కేటాయించిన 4,393 మంది (70 శాతం) ఎక్సైజ్ సిబ్బందిని తిరిగి మాతృ శాఖలోకి తీసుకురానున్నారు. సెబ్ ఏర్పాటు కాక మునుపు ఎక్సైజ్‌శాఖ స్వరూపం ఎలా ఉండేదో అదే తరహా వ్యవస్థను మళ్లీ పునరుద్ధరించనున్నారు. సెబ్ రద్దుకు మంత్రివర్గం ఇప్పటికే ఆమోదం తెలిపిన నేపథ్యంలో దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను డీజీపీ ద్వారకా తిరుమలరావు ఇవాళ విడుదల చేశారు.సెబ్ ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ శాఖలో ఉన్న 6,274 మందిలో 1,881 (30 శాతం) మందిని మాత్రమే ఎక్సైజ్‌లో ఉంచి.. మిగతా వారందరినీ సెబ్‌కు కేటాయించారు. ఇప్పుడు వారిని మళ్లీ ఎక్సైజ్‌లోకి తీసుకురానున్నారు. వీరంతా ఎక్సైజ్ కమిషనర్ నియంత్రణ, పర్యవేక్షణలో పనిచేస్తారు. ఐజీ ర్యాంకు కలిగిన ఐపీఎస్ అధికారి నేతృత్వంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటుకానుంది.

## ఏలేరు వరద ఉద్ధృతిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష



అమరావతి: ఏలేరు వరద ఉద్ధృతిపై కాకినాడ కలెక్టర్, అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. వరద పరిస్థితిపై ఫోనులో వివరాలు తెలుసుకున్నారు.కాకినాడ జిల్లా వ్యాప్తంగా 62 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అధికారులు తెలిపారు. గండ్లు పడి రోడ్లపై నీటి చేరికతో రాకపోకలకు అంతరాయం కలిగిందన్నారు. ఏలేరు వరద ఉద్ధృతి క్రమంగా తగ్గుముఖం పడుతోందని డిప్యూటీ సీఎంకు కలెక్టర్ వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, పాలు అందించాలని పవన్ ఆదేశించారు.

**కిర్లంపూడి మండలంలో తీవ్ర నష్టం**

కాకినాడలో ఏలేరు వరద క్రమంగా తగ్గుతోంది. పలు చోట్ల ఇళ్లు ఇంకా జల దిగ్బంధంలోనే ఉన్నాయి. ఏలేశ్వరం, జగ్గంపేట, కిర్లంపూడి, గొల్లప్రోలు మండలాల్లో పంటలు నీటమునిగాయి. పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట మండలాల్లో పంట నష్టం జరిగింది. జిల్లాలో అత్యధికంగా కిర్లంపూడి మండలంలో తీవ్ర పంట నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. కిర్లంపూడి మండలం భూపాలపట్నంలో వరదలో సుబ్బారావు అనే వ్యక్తి గల్లంతయ్యాడు. అతని ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు.మరోవైపు పోలవరం ప్రాజెక్టుకు గోదావరి వరద పెరుగుతోంది. స్పిల్‌వే ఎగువన 33.64 మీటర్లు, దిగువన 25.25 మీటర్ల నీటి మట్టం నమోదైంది. 48 గేట్ల ద్వారా 12,20,318 క్యూసెక్కుల గోదావరి వరదను దిగువకు విడుదల చేస్తున్నారు.

## ప్రజలు కష్టాల్లో ఉంటే జగన్‌కు రాజకీయాలు కావాలా?



మంగళగిరి: విపత్తుల సమయంలో అందరూ సహాయం చేస్తుంటే వైకాపా నేతలు మాత్రం రాజకీయాలు చేస్తున్నారని ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రకాశం బ్యారేజీని పడవలతో కూల్చేయాలని కుట్ర పన్నారని ఆరోపించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."ప్రజలు కష్టాల్లో ఉంటే జగన్‌కు రాజకీయాలు కావాల్సి వచ్చిందా?స్వాతంత్ర్య సమరయోధుడు జైలులో ఉన్నట్లు నందిగం సురేష్‌ను పరామర్శించారు. గత 10 రోజులుగా సీఎం చంద్రబాబు విజయవాడలోనే ఉన్నారు. అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు. బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొనే జగన్‌కు ప్రజల కష్టాలేం తెలుస్తాయి" అని రాంప్రసాద్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## విజయవాడ వరదలకు జగనే కారణం: మంత్రి నిమ్మల



విజయవాడ: విజయవాడ వరదలకు మాజీ సీఎం జగనే కారణమని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. పురపాలక శాఖమంత్రి నారాయణ, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు."2020లో జగన్ ప్రభుత్వం 198 పనులను రద్దు చేసింది. రద్దు చేసిన వాటిలో బుడమేరుకు సంబంధించి 5 పనులు ఉన్నాయి. బుడమేరు డైవర్షన్ ఛానల్ పనులను చంద్రబాబు 80శాతం పూర్తి చేశారు. బుడమేరు బెజవాడకు దుఃఖదాయిని అని తెలిసి చంద్రబాబు పనులు ప్రారంభించారు. మిగిలిన పనులను జగన్ పూర్తి చేసి ఉంటే గండ్లు పడేవి కావు.బుడమేరుకు గండ్లు పడటం వల్లే విజయవాడకు వరదలు వచ్చాయి. ఐదు సంవత్సరాల జగన్ పాలనా పాపం ఫలితమే ఈ రోజు విజయవాడకు వరదలు. జగన్ చేసిన పాపం ప్రజలకు శాపంగా మారింది. ఆధునికీకరణ పనులను రద్దు చేసిన జగన్‌కు బుడమేరు గురించి మాట్లాడే అర్హత లేదు. 13.08లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రకాశం బ్యారేజీ నీరందిస్తోంది. అలాంటి బ్యారేజీపై కూడా జగన్ కుట్ర పన్నారు. బోట్లు కొట్టుకుపోతాయని తెలిసి కూడా యజమాని లంగరు వేయలేదు. కుట్ర లేకపోతే బోట్లకు లంగరు ఎందుకు వేయలేదు? ఒకదానికొకటి లింక్ చేసి మూడు బోట్లకు లంగరు వేయకుండా నైలాన్ తాడుతో కట్టి వదిలేశారు. మూడు బోట్ల బరువు 120 టన్నులు ఉంటుంది. ఆ మూడు బోట్లు ఢీకొని 17 టన్నుల బరువు ఉన్న కౌంటర్ వెయిట్ రెండు ముక్కలైంది. అదే పడవలు బ్యారేజీ పిల్లర్‌ను ఢీకొని ఉంటే కృష్ణా, గుంటూరు జిల్లాల పరిస్థితి ఏంటి?" అని నిమ్మల రామానాయుడు ఆందోళన వ్యక్తం చేశారు.

## జగన్‌కు 11 సీట్లు ఎందుకిచ్చామా అని ప్రజలు బాధపడుతున్నారు: మంత్రి అనగాని



అమరావతి: విపత్కర పరిస్థితుల్లో జగన్ తీరు చూసి 11 సీట్లైనా ఎందుకు ఇచ్చామని ప్రజలు బాధపడే పరిస్థితి కనిపించిందని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు.ఆయన ఫేక్‌తో పెరిగి.. అసత్యాలతో రాజకీయ జీవితం సాగిస్తున్నారని విమర్శించారు. ఈ విషయం రోజూ రుజువు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు."దేశంలో సీఎంగా పనిచేసినా ఏ ఒక్కరూ ఇంత నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పలేరు.. బురద రాజకీయం చేయలేరు. బుడమేరు, డైవర్షన్ కెనాల్, రెగ్యులేటర్ ఎక్కడున్నాయి? గండ్లు ఎప్పుడు.. ఎక్కడ పడ్డాయి?కృష్ణా నది ప్రవాహాలు ఎలా వచ్చాయనే కనీస అవగాహన కూడా లేకుండా జగన్ మాట్లాడుతున్నారు. ఒక ఫేక్‌ను పట్టుకుని అదే నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. తెదేపా కార్యాలయంపై దాడిని కూడా సమర్థించుకునే నీచమైన వ్యక్తి. ప్రజలు కష్టాల్లో ఉంటే పంటలను దగ్ధం చేసిన చరిత్ర ఉన్నవారి వద్దకు వెళ్లడం జగన్‌కే చెల్లింది. 6 లక్షల మంది వరదలో చిక్కుకునేందుకు కారణం జగన్ చేసిన పాపాలే. దానికి ఆయన క్షమాపణలు చెప్పాలి" అని సత్యప్రసాద్ డిమాండ్ చేశారు.

# ఎడిటోరియల్

## ప్రజాభీష్టానికి పాతర

వేసవి ఒలింపిక్స్, పారాలింపిక్స్ – రెండూ పూర్తవడంతో ఫ్రాన్స్‌లో ఆటల వేడి ముగిసిందేమో కానీ, రాజకీయ క్రీడ మాత్రం బాగా వేడెక్కింది. కన్జర్వేటివ్ రిపబ్లికన్స్ పార్టీ నేత మిషెల్ బార్నియెర్‌ను దేశ ప్రధానిగా నియమిస్తున్నట్టు ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్ గడచిన గురువారం చేసిన ప్రకటనతో రచ్చ రేగుతోంది. కొద్ది నెలల క్రితం జూన్ 9న పార్లమెంట్ దిగువ సభను రద్దు చేసి, ఆకస్మిక ఎన్నికలు ప్రకటించి, దేశాన్ని రాజకీయ ప్రతిష్టంభనకు గురి చేసిన మెక్రాన్ తీరా ఎన్నికల ఫలితాలొచ్చిన 60 రోజుల తర్వాత తాపీగా ప్రజాతీర్పుకు భిన్నంగా నాలుగో స్థానంలో నిలిచిన పార్టీ వ్యక్తిని ప్రధానమంత్రి పీఠంపై కూర్చోబెట్టారు. ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లయిన దేశంలో జరిగిన ఈ అపహాస్యమే ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది. ఆగ్రహించిన వేలాది జనం వీధుల్లోకి వచ్చి, ప్రదర్శనలకు దిగింది అందుకే. కొత్త ప్రధాని సారథ్యంలో సరికొత్త ప్రభుత్వం కొలువు తీరుతుంది కానీ, రాజకీయ సంక్షోభం అంచున ఉన్న దేశానికి సారథ్యం వహించడం అగ్నిపరీక్షే. వెరసి ఫ్రాన్స్‌లో అనిశ్చితి తొలగకపోగా, మరింత పెరగనుండడమే వైచిత్రి. నిజానికి, ఫ్రాన్స్‌లో జూలైలో రెండో విడత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తీవ్ర మితవాద పక్షమైన 'నేషనల్ ర్యాలీ'నీ, అలాగే మెక్రాన్‌కు చెందిన 'రినైజెన్స్ బ్లాక్'నూ వెనక్కి నెట్టారు. వామపక్ష కూటమి 'న్యూ పాపులర్ ఫ్రంట్' (ఎన్ఎఫ్‌పీ)కి అధిక మద్దతు ప్రకటించారు. అయితే, ఎన్ఎఫ్‌పీకి పూర్తి మెజారిటీ రాకపోవడంతో హంగ్ పార్లమెంట్ ఏర్పడింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఎన్నడూ లేని విధంగా ఇన్నాళ్ళుగా కొత్త ప్రభుత్వమేదీ లేకుండానే మెక్రాన్ కథ నడిపారు. పైగా, అధ్యక్షుడిగా తనకున్న విశేషాధికారాన్ని వాడి, వామపక్ష కూటమి ప్రతిపాదించిన అభ్యర్థు లెవరినీ ప్రధానిగా అంగీకరించలేదు. చివరకు ఎన్నికల్లోని ప్రజా తీర్పును అగౌరవిస్తూ, నాలుగో స్థానంలోని పార్టీ తాలూకు వ్యక్తిని ప్రధానిగా దేశాధ్యక్షుడు ఎంపిక చేయడం ఓటర్లకు, అందునా యువతరానికి అమితమైన ఆగ్రహం కలిగించింది. దాని పర్యవసానమే – వేలాదిగా జనం వీధు ల్లోకి రావడం! ఒక రకంగా ఈ ప్రధానమంత్రి ఎంపిక 'ఎన్నికల చోరీ' అని పేర్కొంటూ, ఏకంగా దేశాధ్యక్షుడు మెక్రాన్‌కే ఉద్వాసన పలకాలంటూ వాదించే స్థాయికి పరిస్థితి వెళ్ళింది. ఏ పార్టీకీ పూర్తి మెజారిటీ లేని పరిస్థితుల్లో ఉన్నంతలో అధిక స్థానాలున్న కూటమికే పగ్గాలు అప్పగించడం విహితమని స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వ సిద్ధాంతాలను ప్రవచించిన ఘన ప్రజాస్వామ్యం నుంచి ఎవరైనా ఆశిస్తారు. కానీ, 2017 నుంచి విభజన రాజకీయాలు చేస్తున్న ప్రెసి డెంట్ మెక్రాన్ ఎన్నికలలో తన పార్టీ కింద పడ్డా తనదే పైచేయిగా వ్యవహరించారు. వరుసగా చేసన్తూ వస్తున్న తప్పుల్ని కొనసాగిసన్తూ ఇష్టారీతిన వ్యవహరించారు. ఆ మాటకొస్తే, రాజకీయాల పట్ల నమ్మకం క్షీణింపజేసే ఇలాంటి చర్యల వల్లనే ఫ్రాన్స్ సహా యూరప్ అంతటా తీవ్ర మితవాదం పైకి ఎగసింది. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో ఆధిక్యం కనబరిచినవారికి కనీసం ఏకాభిప్రాయ సాధనకైనా అవకాశమివ్వకుండా అధ్యక్షుడు తన పదవీకాలపు లెక్కలతో తోచిన ఎంపికలు చేయడం అవివేకం. తీవ్ర మితవాదానికీ, దాని జాత్యహంకార, విదేశీయతా విముఖ సిద్ధాంతానికీ పట్టం కట్టరాదన్న ప్రజాభీష్టానికి వ్యతిరేకం. ఈ కొత్త సర్కార్ కింగ్ మేకర్లయిన తీవ్ర మితవాదుల మద్దతుపై ఆధార పడక తప్పని స్థితి. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో అధ్యక్షుడు దేశాన్ని మళ్ళీ చిక్కుల్లోకి నెట్టారు. అలాగని ప్రధానిగా ఎంపికైన 73 ఏళ్ళ బార్నియెర్ మరీ అనామకుడేమీ కాదు. బ్రెగ్జిట్‌పై యూరోపియన్ యూనియన్ పక్షాన గతంలో సంప్రతింపులకు సారథ్యం చేసిన వ్యక్తి. ఏకాభిప్రాయ సాధనలో ప్రసిద్ధుడు. రాజకీయ – సైద్ధాంతిక విభేదాలకు అతీతంగా అందరినీ కలుపుకొని పోగలి గినవాడు. ముగ్గురు దేశాధ్యక్షుల హయాంలో మంత్రిగా చేసిన ఆయనది యూరోపియన్ అనుకూల వైఖరి. అది వామపక్షాలకు నచ్చవచ్చు. ఇక, వలసల నియంత్రణకు మరింత కఠినమైన నిబంధనలు ఉండాలన్న వాదననే బార్నియెర్ సమర్థిస్తున్నారు. అది కన్జర్వేటివ్‌లకు నచ్చే అంశం. ప్రభుత్వ భవితవ్యంపై అనిశ్చితి నెలకొనడంతో… ప్రధానిగా ఇలాంటి వ్యక్తే సరైనవాడని మెక్రాన్ ఎంచు కున్నారట. కానీ, ఫ్రెంచ్ సమాజం నుంచి ఆమోదం లభించడం, రాజకీయంగా విజయం సాధించడం మెక్రాన్, బార్నియెర్‌లు ఇద్దరికీ అంత సులభమేమీ కాదు. సుదీర్ఘంగా శ్రమించక తప్పదు. యూకేతో బ్రెగ్జిట్ ఒప్పందం వేళ చేసినట్టే… ఇప్పుడూ ఏదో ఒక రాజీ మార్గంలో, అందరి మధ్య సహకారం సాగేలా కొత్త ప్రధాని చేయగలుగుతారా అన్నది ఆసక్తికరమైన అంశం. వచ్చే 7 నుంచి 12 ఏళ్ళ లోగా ఫ్రాన్స్ తన ప్రభుత్వ లోటును 10 వేల కోట్ల యూరోల పైగా తగ్గించనట్లయితే, ఇటలీ లాగానే ఫ్రాన్స్ సైతం అప్పుల సుడిగుండంలో చిక్కుకుపోతుందని ఆర్థిక వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అక్టోబర్ 1లోగా కొత్త ప్రధాని, ఆర్థిక మంత్రితో కలసి 2025 బడ్జెట్ ముసాయిదాతో బిల్లుకు రూపకల్పన చేయాల్సి ఉంది. అది అతి కీలకమైన మొదటి అడుగు. అదే సమయంలో దేశాన్ని ఒక్క తాటి మీదకు తీసుకురావడానికే తాను పగ్గాలు చేపట్టినట్టు ఫ్రెంచ్ ప్రజానీకానికి ఆయన నచ్చజెప్పగలగాలి. ఏమైనా, ప్రజలు, పార్టీల మధ్య నెలకొన్న తీవ్ర స్థాయి విభేదాలతో ఫ్రెంచ్ రిపబ్లిక్ ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో ఉంది. అది ఈ ఘన ప్రజాస్వామ్యా నికి పెను ముప్పు. ఆ ప్రమాదాన్ని తప్పించడంతో పాటు ఇంకా అనేక సమస్యలను కొత్త ప్రధాని నేతృత్వంలోని ప్రభుత్వం పరిష్కరించాల్సి ఉంది. ఇప్పటికే పాలన పూర్తిగా అటకెక్కిన ఫ్రాన్స్‌ను ఆ దేశపు అతి పెద్ద వయసు ప్రధాని, అధ్యక్షుడు కలసి ఎలా ముందుకు నడిపిస్తారో వేచి చూడాలి.

# కేసీ కెనాల్ భూమి ఆక్రమణకు గురి కావడం వాస్తవం

### పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం: కేసి కెనాల్ ఏఈ జమాల్ వలి





చెన్నూరు, రాయల్ జర్నలిజం, సెప్టెంబర్ ,11,: చెన్నూరు కేసీ కెనాల్ భూముల్లో అక్రమ కట్టడాలతో ఆక్రమణకు గురి కావడం వాస్తవమని పై అధికారులకు దృష్టికి తీసుకెళ్లి వారి నిర్ణయం మేరకు చర్యలు చేపడతామని కేసీ కెనాల్ ఏఈ జమాల్ వలి చెప్పారు .చెన్నూరు ఎస్బిఐ ఎదురుగా ఉన్న కేసీ కెనాల్ భూముల్లోని సర్వే నంబర్ 840 బి 1,841 లలో ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని స్థానిక రైతు అంబవరం భాస్కర్ రెడ్డి జూలై నెలలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది .ఈ విషయంపై పలు వార్తాపత్రికలుజులై 30వ తేదీన "కేసి భూములు అక్రమ కట్టడాలు "అనే శీర్షికతో వార్తలు ప్రచురితమయ్యాయి .దీంతో స్పందించిన కేసీ కెనాల్ అధికారులు అక్రమ కట్టడాలను పరిశీలన చేసి స్థానిక రెవిన్యూ అధికారులను ,కేసీ కెనాల్ పరిధిలో హద్దులు నిర్ణయించాలని కోరడం జరిగింది. దీంతో సెప్టెంబర్ 11వ తేదీన బుధవారం కేసీ కెనాల్ అధికారులు స్థానిక రెవెన్యూ సర్వేయర్‌సోమశేఖర్ ద్వారా కొలతలు వేయడం జరిగింది. ఈ విషయంపై కేసీ కెనాల్ ఏ ఈ జమాల్ వలి విలేకరులు వివరణ కోరగా కేసీ కెనాల్ భూమి కొంత మేరకు ఆక్రమణ గురి కావడం నిజమేనని స్థానిక సర్వేయర్ సోమశేఖర్ రెవెన్యూ సిబ్బందిద్వారా కొలతలు వేయడం జరిగిందన్నారు .అలాగే రెవెన్యూ అధికారులు ఇచ్చిన రిపోర్ట్ మేరకు కేసి కెనాల్ పై అధికారులదృష్టికి తీసుకెళ్తామని చెప్పారు .అలాగే పై అధికారుల నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామని వివరించారు .ఈ విషయంపై అర్జీదారుడు అంబవరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూకలెక్టర్కు గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు చేసిన 40 రోజులకు అధికారులు చర్యలు చేపట్టారన్నారు. అలాగే చెన్నూర్ హైవే కాలువ నుంచి భారతి పాఠశాల వరకు కొలతలు వేసి హద్దులు నిర్ణయిస్తే రైతులకు రస్తా ఏర్పడుతుందన్నారు. అంతవరకు ఉన్న కంప చెట్లను తొలగిస్తే కొలతలు చేపడతామని చెప్పారు. కేసి కెనాల్ అధికారులు తగువిధంగా చర్యలు తీసుకోకపోతే మళ్లీ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో జరిగే గ్రీవెన్స్ సెల్ ను ఆశ్రయించక తప్పదని అన్నారు .ఈ విధంగా ప్రభుత్వ భూములు ఆక్రమం గురి కాకుండా అధికారులు ఎట్టి చర్యలు చేయబడితే ఇతరులు ఇటువంటి పని చేయకుండా కనువిప్పు కలుగుతుందన్నారు అధికారులు చర్యల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని తెలియజేశారు.

# ఎస్సీ ఎస్టీ బీసీలను విస్మరిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

### కిసాన్ మోర్చా జిల్లా మార్కెట్ యార్డ్ కన్వీనర్



అమరాపురం రాయల్ జర్నలిజం న్యూస్ సెప్టెంబర్ 11:– కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో భాగంగా ఎస్సీ ఎస్టీ బీసీలను విస్మరిస్తూ వ్యాఖ్యానించడంపై కిసాన్ మోర్చా జిల్లా మార్కెట్ యాడ్ కన్వీనర్ మడకశిర టి .సుబ్బారాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి తిరిగి రావొద్దు, భారత దేశాన్ని ,భారత రాజ్యాంగాన్ని అమెరికాలో కించపరిచ్చి ఎస్సీ ఎస్టీ బీసీ బడగూ బలహీన వర్గాలుకు రిజవేశన్లు రద్దు చేయాలి అని మాట్లాడడం తగదని ఆయన పేర్కొన్నారు. ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ బడగూ బలహీన వర్గాలు సంతోషంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీకి నాయకులకు లేదన్నారు. నాసరికం గాంధీలుగా చలామణి అయి భారత దేశ ప్రజల 70ఏళ్ళు శ్రమ దోపిడీ చేసింది చాలన్నారు. మా భారత దేశం మీరు అడుగు పెడితే దెబ్బతిటుందంటూ రాహుల్ గాంధీ భారత దేశం లో ఎస్సీ ఎస్టీ బీసీ బడగూ బలహీన వర్గాలు ఇప్పుడిపుడే 10 ఏళ్ళు నుండి బదుకులు కట్టుకుటున్నాము అని ఆయన తెలిపారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం

రాయల్ జర్నలిజం ములకలచెరువు ఆగస్టు 11: ములకలచెరువు మండలం నల్లగుట్టలో ఘనంగా వినాయక చవితి వేడుకలు జరుపుకున్నారు. యువతీ యువకులు పాల్గొని పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి గణనాధునికి వీడ్కోలు పలికారు. భక్తాదులందరికి తీర్థప్రసాదాలు అందజేసి గణనాథుని పూజలో నిమగ్నమయ్యారు. ప్రతి సంవత్సరం వచ్చే ఈ యొక్క పండుగలు చిన్నా పెద్ద తేడా లేకుండా కులమత బేధాలు తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఈ యొక్క పండగను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. కార్యనిర్వాహకులు మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే ఈ పండుగను అందరూ కలిసికట్టుగా



జరుపుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గణేష్, మోహన్, చందు, బావయ్య పాల్గొన్నారు.

# హాలుకూరులో ఘనంగా గణపతి నిమజ్జనం



(అమరాపురం) రాయల్ జర్నలిజం: మండల పరిధిలోని హాలుకురు గ్రామంలో విద్యా గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్యను యువకులు ఉత్సాహంగా పురవీధుల గుండా తిప్పుతూ స్వామిపై పాటలు పాడుతూ నృత్యం చేసిన దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రచార వ్రత యాత్రలో స్వామివారిని ప్రత్యేక అలంకరణ తో అంగరంగ వైభోగంగా డెకరేషన్లతో విగ్రహ మూర్తిని ఏర్పాటు చేసుకొని పురవీధుల గుండా తిప్పారు. అనంతరం హాజరైన గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక చెరువు కుంటలో స్వామివారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో హల్కూరు .మంజునాథ, గిరీష్ కుమార్, కిరణ్ కుమార్, అభిషేక్ ,చందు, నవీన్ కుమార్ ,దీక్షిత్, భారత్, లోకేష్, దినేష్ ,శ్రీధర్, నాగరాజు, అనిల్ కుమార్, బంగారి ,దేవరాజు, మన్మథ ,హల్కూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ సాధ్యం

రాయల్ జర్నలిజం( రాయచోటి) సెప్టెంబర్ 11: హెచ్ ఐ వి అవగాహనలో ప్రతి విద్యార్థి బాధ్యత వహించి జాగ్రతలు పాటిస్తే ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించవచ్చుని అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శైలజ అన్నారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి లోని డైట్ కళాశాల నందు బుధవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు విద్యాశాఖ సంయుక్తంగా జిల్లా స్థాయి రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ యుక్త వయసుకు వచ్చిన విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాప్తి మీద అవగాహన కల్పించడం ద్వారా ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపించవచ్చునని అన్నారు. క్విజ్ పోటీలు, మారథాన్ వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఎయిడ్స్, సాధారణ ఆరోగ్యము, రుతుస్రావ చక్రము, ఆరోగ్యకర ఆహారము,స్వచ్ఛంద రక్తదానం, ప్రభుత్వ ఆరోగ్య పథకాలపై క్విజ్ పోటీలు నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుండి 36 బృందాలు ఈ క్విజ్ పోటీలలో పాల్గొన్నాయి అన్నారు. ఈ సందర్భంగా డైట్ ప్రిన్సిపల్ జ్యోతిర్మయి మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ఉత్తమ పౌరులుగా తయారవుతారని అన్నారు. మంచి అలవాట్ల ద్వారా మంచి ఆరోగ్యాన్ని సాధించవచ్చునని అన్నారు. ఈ క్విజ్ పోటీలలో మొదటి స్థానం సాధించిన సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రుక్సానా, రుక్సార్ లకు రూపాయలు ఐదువేల నగదు బహుమతిని, ద్వితీయ స్థానం సాధించిన పెద్ది వీడు రెడ్డివారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు సుధారాణి,అశ్విత లకు రూపాయలు 4 వేల నగదు బహుమతిని, తృతీయ స్థానం సాధించిన మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆయేషా, సాయి శ్రీ లకు రూపాయలు మూడువేల నగదు బహుమతి తో పాటు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. జిల్లా విజేతలుగా నిలిచిన మూడు టీముల విద్యార్థులు ఈనెల 18న విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనాలని క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఆఫ్ కాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ రవీంద్రారెడ్డి, జిల్లా రిసోర్స్ పర్సన్ అల్లా వలి, ప్రాజెక్టు సిబ్బంది స్వాతి, సాదిక్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తి జన సందోహంతో గణపతి నిమర్జనం





(రామసముద్రం)సెప్టెంబర్ 11 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలంలో 5వ రోజు వినాయక నిమర్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఉడిగోల్ల పల్లి గ్రామంలో యువత పెద్ద ఎత్తున విగ్నేశ్వరునికి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు రోజులుగా స్వామి వారిని పూజించి ఈరోజు స్వామివారికి భారీగా బళ్లారి డ్రమ్స్ ఏర్పాటు చేసి గ్రామంలో స్వామివారిని ఊరేగించి యువత చిన్నలు పెద్దలు మహిళలు రంగులు చల్లుకుంటూ ఆడుతూ పాడుతూ మేళతాళాలు నడుమ నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. మూగవాడు పంచాయతీ గంపన పల్లి గ్రామంలో గణపతి మండపంలో గత ఐదు రోజులుగా పూజలు నిర్వహించి బుధవారం స్వామివారిని ఊరేగించి ఇంటింట కర్పూర హారతులు పట్టి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి డీజే పాటలకు యువత ఆడుతూ పాడుతూ బాణాసంచ పేలుస్తూ స్వామివారికి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే దిగవ బొంపల్లి ఎగవ బొంపల్లి లో గ్రామాలలో కూడా స్వామి వారి నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. సమీపంలోని చెరువులలో స్వామివారి నిమర్జనాలని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ గణనాదుని దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) సెప్టెంబర్ 11 : ప్రజలలో భక్తి భావం మరింత పెరగాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల పట్టణం 14వ వార్డు కారుమూరి హనుమంతరావు కాలనీలో బీమా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన గణపతి ఉత్సవాలలో భాగంగా జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ వార్డు ప్రజలు, భీమా కోటేశ్వరరావు అందరూ కలిసికట్టుగా వినాయక చవితి ఉత్సవాలు చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయన్నారు. గణనాధునికి ప్రత్యేక పూజలు అందించి గంగమ్మ ఒడిలో కలిపే సమయాలలో యువత ఎన్నో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త నామల వెంకట శివ నారాయణ, న్యాయవాది బీమాలు లీలా కృష్ణ, పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు పట్టణ ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం..

### రాష్ట్ర టీడీపీ కార్య నిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



రాయల్ జర్నలిజం (రాయచోటి )సెప్టెంబర్ 11: అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ,టిటిడి మాజీ పాలకమండలి సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. వినాయకుని వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం రాత్రి రాయచోటీ పట్టణంలోని లక్ష్మీపురంలో వినాయకుని విగ్రహం దగ్గర సుగవాసి ప్రసాద్ బాబు సమాచార హక్కు చట్టం న్యాయ పోరాట కమిటీ రాయచోటి టౌన్ ప్రెసిడెంట్ వంకరపల్లి రిజ్వాన్ మరియు వల్లూరి రాయచోటి టౌన్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షబ్బీర్ , ఏర్పాటుచేసిన పూజ మరియు అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ వినాయకుని విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనియమం అన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు. లక్ష్మీపురం వినాయక ఉత్సవ కమిటీ వారు ప్రసాద్ బాబు కి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం న్యాయ పోరాట కమిటీ,అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఏపీ స్టేట్ కమిటీ మెంబర్ షేక్ ఖలీలుల్లా,జనరల్,సెక్రెటరీ ,దయ్యాల రామానుజులు , సహదేవ, వెంకటాద్రి, రెడ్డెన్న, బాషా, ప్రసాద్, కామాల్ , బడిశెట్టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
12 THUSDAY SEPTEMBER 2024
గురువారం 12 సెప్టెంబర్ 2024


# ప్రభుత్వ ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ లపై చర్యలు తీసుకోవాలి



రాయల్ జర్నలిజం పీలేరు నియోజకవర్గ పరిసర ప్రాంతాలు మరియు వివిధ ప్రాంతాల ప్రజల రక్తాన్ని తాగుతున్న ప్రైవేట్ ల్యాబ్ నిర్వాహకులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఈరోజు డి.బి.యస్.ఫ్. కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్స్ గా పనిచేస్తూ ప్రైవేట్ ఆసుపత్రులలో ల్యాబ్ లు నిర్వహిస్తూ లక్షలాది రూపాయలు దండుకొంటున్న పీలేరు ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్ లపై శాఖపరమైన చర్యలు తీసుకోని వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని దళిత బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్‌గా డిమాండ్ చేశారు ప్రభుత్వ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ ల్యాబ్ లలో రక్త పరీక్షల ధరల పట్టికలు సైతం ప్రదర్శించకుండా విచ్చలవిడిగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ ల్యాబ్ ల యజమానుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను కొంతమంది ప్రభు

# వరద బాధితుల మధ్య చంద్రబాబు..

## విలాసవంతమైన ప్యాలెస్ లో జగన్ రెడ్డి




రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 11: జగన్ రెడ్డి రాష్ట్రంలో బురద రాజకీయం చేస్తున్నా రని. గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు బుధవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.జగన్ బెంగళూరు ప్యాలస్ లో ఉంటూ పంచభక్ష్య పరమాన్నాలు తింటూ.. విజయవాడలో వరద బాధితుల మధ్య మోకాళ్ళ లోతులో పర్యటిస్తూ.. బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్న చంద్రబాబును విమర్శించటం జగన్ దగుల్బాజీ తనానికి నిదర్శనం అని తీవ్రంగా దుయ్యబట్టారు . బుడమేరు వరదలు రావడానికి కారణం జగనే అని రాష్ట్ర ప్రజలు అంటున్నారు.దానికి సమాధానం చెప్పే దమ్ముందా.. అని ప్రశ్నించారు చంద్రబాబు నాయుడు రోజుకు 22 గంటలు పని చేస్తూ.. గంట, రెండు గంటాలు మాత్రమే నిద్రపోతున్న దార్శకుని చంద్రబాబును జగన్ విమర్శిస్తున్నాడు.. అది నోరా-తాటి మట్టా. అని చెప్పారు లండన్ వెళ్లి కూతురుని పలకరించటానికి ఐదు సంవత్సరాల పాస్ పోర్ట్ కావాలని ఒత్తిడి చేయడానికి అసలు కారణం ఏంటి? పాస్ పోర్టు అనుమతిపై జగన్ వ్యవహరిస్తున్న తీరును చూస్తే అనుమానం కలుగుతోంది. జగన్ లండన్ వెళ్లితే తిరిగి వస్తారడని గ్యారెంటీ లేదు. అని తెలిపారు విజయ మాల్యా, నిరజ్ మోడీ తరహాలో లండన్ లోనే జగన్ స్థిరపడిపోవాలని ఆలోచనలో ఉన్నారని తెలిపారు బెంగళూరు తన రాజమహల్ లో స్థానిక కాంగ్రెస్ నాయకులకు విందు ఇచ్చి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేసిన విషయం వాస్తవం కాదా.! మీకు ధైర్యం ఉంటే కాంగ్రెస్ నాయకులతో ఏమి మాట్లాడారో చెప్పండి.జగన్ ,ఇండియా కూటమి,లో చేరడానికే బెంగుళూరులో కాంగ్రెస్ నేతలతో సమావేశం అయ్యారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోవడానికి కారణం జగనే..ఇసుక మాఫియా లబ్ధి కోసమే 33మంది చనిపోవడానికి జగన్ కారకుడైయ్యాడు. అన్నమయ్య వరదలల్లో గిరి ప్రసాద్ అనే పూజారి కుటుంబానికి చెందిన 9మంది చనిపోవడానికి జగన్ అసమర్ధతే కారణం. ప్రకాశం బ్యారేజీ గేట్లు దెబ్బతినడానికి కారణం మీరు కాదా..? బ్యారేజీ గేట్లను 4పడవలు ఢీ కొట్టడంలో జగన్, సజ్జల కుట్ర ఉంది. ఆ పడవలు వైసీపీ నాయకులు మాజీ ఎంపీ, సురేష్, తలశిల రఘురాం అనుచరులవే అని బయట పడింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేసి కుట్ర వెలికి తీయాలి. అని తెలిపారు విజయవాడలో వచ్చిన వరదలకు అనేక మంది నాయకులు, హీరోలు, సామాన్య ప్రజలు విరాళాలు అందించారు. వరదల్లో ఇంత నష్టం జరిగిన రూ.లక్షల కోట్లు సంపాదించిన జగన్ కోటి రూపాయలు విరాళం ఇవ్వటం.. అది కార్యకర్తల ద్వారా పంపిణీ చేయడం హాస్యాస్పదం. అనేక కంపెనీలు ఉన్నజగన్.. ఒక్కొక్క కంపెనీ చొప్పున రూ.కోటి ఇవ్వలేడా..? బురద రాజకీయం చేస్తున్న జగన్ కు రాష్ట్ర ప్రజలు సరైన సమాధానం చెప్పారు. చంద్రబాబు పది రోజుల నుండి కలెక్టర్ కార్యాలయంలోనే ఉండి ఆయన చేస్తున్న పని తీరును కేంద్ర మంత్రులతో సహా అభినందిస్తున్నారు. వైసీపీ నాయకులకు ధైర్యం ఉంటే ప్రజా క్షేత్రంలోకి రావాలి. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకట రమణారెడ్డి జయరామిరెడ్డి అంజద్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు : శివ శంకర్



రామసముద్రం సెప్టెంబర్ 11 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన మదనపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శివశంకర్, రామసముద్రం వ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్ అకస్మితగా తనిఖీ చేశారు.ఎరువులు మందులు మరియు యూరియా ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమరాదని ధర పట్టికలను ప్రతిరోజు దుకాణంలో ఉంచాలని ఆదేశించారు. ప్రతి రైతుకు బిల్లులు అందజేయాలని ఎరువులు ప్రతి దుకాణంలోన మరియు ప్రతి రైతు సేవా కేంద్రాలలోనా అందుబాటులో ఉన్నాయని ఎవరు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుకాణా దారులు, రామసముద్రం వ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద వాడికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుంది

రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 11 : బాపట్ల:అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. పిట్లవాణిపాలెం మండలం మంతెన వారిపాలెం కు చెందిన మంతెన లక్ష్మీప్రసన్న హైదరాబాదులోని సింధు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రురాలుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్‌ఓసి ను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు బాధ్యతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు,బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.




# బొమ్మిసెట్టి కిరణ్ కుమార్‌కు మరో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



రాయల్ జర్నలిజం రామాపురం సెప్టెంబర్ 11: రామాపురం మండలంకు చెందిన బొమ్మిసెట్టి కిరణ్ కుమార్ కు బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ సిటీలోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో కిరణ్ కుమార్ ను హాస్పిటల్ లో పరామర్శించి హాస్పిటల్ ఖర్చులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందచేసిన మాజీ ఎమ్మెల్యే ద్వారక నాథ్ రెడ్డి , అనంతరం మెరుగైన వైద్యం తీసుకొవాలి అని కిరణ్ కుమార్ కు వైద్యులు సూచించగా అంత డబ్బు పెట్టుకోలేక కిరణ్ కుమార్ హాస్పిటల్ నుంచి ఓబుల్ రెడ్డిగారిపల్లె లో తన స్వగృహమునకు వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు, సోమవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి ఓబుల్ రెడ్డిగారిపల్లి లో కిరణ్ కుమార్ ను కలసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు అడగా తనకు బోన్ మారో ట్రాన్స్ లెట్ చేయాలని అందుకు సుమారు 40 లక్షల వరకు ఖర్చు అవుతుంది అని బొమ్మిసెట్టి కిరణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే ద్వారక నాథ్ రెడ్డి మరో లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు, అనంతరం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే బొమ్మిసెట్టి కిరణ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తో కలసి ప్రభుత్వం తీసుకువెళ్ళము అని, కిరణ్ కుమార్ వైద్యం కొరకు అవసరమైన డబ్బును ప్రభుత్వం నుంచి యల్.ఓ.సి రూపంలో మంజూరు చెపిస్తామని, ముందు ముందు హాస్పిటల్ ఖర్చులకు కూడా తన వంతుగా మరింత ఆర్థిక సహాయం అందచేస్తాను అని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి తెలియచేశారు.

# చెన్నూరులో వినాయకులు పురవీధుల్లో ఊరేగింపు



(చెన్నూరు,) రాయల్ జర్నలిజంసెప్టెంబర్, 11, చెన్నూరు మండల వ్యాప్తంగా ఐదు రోజులు పాటు జరిగిన వినాయక ఉత్సవాలు ఐదో రోజు చెన్నూర్ లో వినాయక ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. శివాలయం వీధి. భవాని నగర్. రాయలసీమ గ్రామీణ బ్యాంక్. కొత్త రోడ్డు. చెన్నూర్ లో పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలు ఊరేగింపు పురవీధుల గుండా బుధవారం అత్యంత వైభవంగా కొనసాగింది. ఊరేగింపులో నృత్యాలు చేస్తూ డబ్బులు వాయించుకుంటూ రంగులు వెదజల్లుకుంటూ బాణాసంచా పేలుస్తూ ఊరేగింపు కొనసాగించారు. అనంతరం చెన్నూరు హైవే వంతెన వద్ద. అలాగే చెన్నూరు కొండపేట పెన్నా నది వంతెన మధ్య వంతెన పై నుంచే విగ్రహాలను పెన్నా నదిలో నిమజ్జనం చేసేందుకు చెన్నూరు సిఐ పురుషోత్తం రాజు అలాగే మండల రెవెన్యూ అధికారులు భారీగా ఏర్పాటు చేశారు. కడప పరిసర ప్రాంతాల నుంచి విగ్రహాలు రావడంతో పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో చెన్నూరు పెట్రోల్ బంకు వద్ద ప్రత్యేక చెక్‌పోస్ట్ ను ఏర్పాటుచేసి విగ్రహాలు తీసుకొచ్చిన వాహనాల్లో భక్తులను దించివేసి డ్రైవర్ ఇద్దరు వ్యక్తులకు మాత్రమే అనుమతించారు. హైవే వంతెన వద్ద నిమజ్జనం కోసం ఉపయోగించే ప్రోక్లైన్ల సహాయంతో వినాయక విగ్రహాలను పెన్నా నదిలోకి వదులుతున్నారు. పెన్నా నదిలో ఎవరిని దిగకుండా రెవిన్యూ అధికారులు సీఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బాపట్ల జిల్లాలో దళిత గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 11 : జిల్లా ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటు చేసి సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంపుదల చేసి సౌకర్యాలను కూడా మెరుగుపరచాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ సభ్యులు బాపట్ల శాసన సభ్యులు వేగేసన నరేంద్ర వర్మ కు అనేక అ0శములతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ పత్రములో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించే విధంగా నూతన గురుకుల పాఠశాలలు నిర్మించాలని, పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు మంజూరు చేయాలని, గత ప్రభుత్వం రద్దు చేసిన దళితుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించి అమలుకి వెంటనే చర్యలు చేపట్టాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల ప్రజలు సైతం అర్హులుగా మార్పులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, సఫాయి కర్మచారి గిరిజనులు డీనోటిఫైడ్ ట్రైబ్స్ డిఎన్టి లకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేద దళిత గిరిజనులకు ఇల్లు ఇళ్ల స్థలాలు కల్పించాలని,దళిత గిరిజన వార్డులకు స్మశాన స్థలాలు కేటాయింపులకు నిధులు విడుదల చేయాలని విషయాలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని ఆయనను కోరినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ దేవరపల్లి డేవిడ్ రాజు జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు ఏ ఎన్ పి ఏస్ నాయకులు చార్వాక, కమిటీ సభ్యులు పొందుగల ప్రసాద్, గుదే రాజారావు, తిరుమల శెట్టి శ్రీనివాసరావు,నవతరం పార్టీ నాయకులు తిరుపతిరావు, డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ లు నూతలపాటి శ్రీలత , వి భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎం విశ్వ కర్మ యోజన పథకం కింద రిజిస్ట్రేషన్ల నిమిత్తం వృత్తిపని వారిలో అవగాహన పెంచండి

## చేతివృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయల్ జర్నలిజం(రాయచోటి,) సెప్టెంబర్ 11: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద రిజిస్ట్రేషన్ల నిమిత్తం చేతి వృత్తి వారిలో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టరు శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రధానమంత్రి విశ్వ కర్మ యోజన పథకం అమలుపై సంబంధిత శాఖల అధికారులు, సభ్యులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. పిఎం విశ్వ కర్మ యోజన పథకం కింద 18 రకాలైన చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని 2023 సెప్టెంబర్ 17 న కేంద్ర ప్రభుత్వం,ప్రారంభించిందన్నారు. ఈ పథకం కింద ఎంపికై ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మొదటి విడతలో ఋణ సౌకర్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ను సరైన రీతిలో అర్హులందరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ శిక్షణ పొందిన వారికి రూ.15 వేలు విలువగల టూల్ కిట్, స్టైఫండ్, లక్ష రూపాయల ఋణ సౌకర్యం తో పాటు అధునాతన పనిముట్లు అందజేస్తారన్నారు. వాటిని ఎలా ఉపయోగించి తమ నైపుణ్యాన్ని మెరుగు పరచుకోవాలన్నది శిక్షణలో తెలియజేయడంతోపాటు, కేంద్ర ప్రభుత్వం జారీ చేయు ధృవ పత్రము మరియు గుర్తింపు కార్డు అందించడం జరుగుతుందన్నారు. ఇందుకు ప్రతి ఎంపీడీఓ చేతివృత్తుల అసోసియేషన్లతో మాట్లాడి ఆ వృత్తుల వారిని రిజిస్టర్ అయ్యేలా అవగాహన,పెంచాలన్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సూరిబాబు, డిపిఓ ధనలక్ష్మి, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సూపర్వైజర్ ఎక్కడ జిల్లా వైద్య అధికారి నాగరాజు



సిద్ధవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్11: సిద్ధవటం మండలం మాధవరం1 మేజర్ గ్రామపంచాయతీ రామకృష్ణాపురం అంగన్వాడి స్కూల్లో బుధవారం జరుగుతున్న పోషక అభియాన్ కార్యక్రమాన్ని కడప జిల్లా వైద్య అధికారి నాగరాజు ఆకస్మిక తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్య అధికారి శివకుమార్, ఎం పి హెచ్ ఓ,నాగవల్లి, ఎం పి హెచ్ ఎస్ రమణయ్య, జ్యోతికల,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్ శ్రీదేవి గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు డి ఎం హెచ్ ఓ నాగరాజు మాట్లాడుతూ పోషణ అభియాన్ కార్యక్రమము సెప్టెంబర్ నెల చివరి వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని జరుగుతాయని గర్భవతులు రక్తహీనత పెరుగుదలకు ఆకుకూరలు, పాలు గుడ్లు బాగా తీసుకోవాలని ఆయన సూచించారు పోషక అభ్యాస కార్యక్రమం జరుగుతున్న కార్యక్రమానికి నేను వచ్చే విషయం ముందే అంగన్వాడీ సిబ్బందికి తెలిపిన కూడా సూపర్వైజర్ రాకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఎం సి హెచ్ కార్డు నందు వ్యాక్సినేషన్ గర్భవతులకు ఇచ్చినప్పుడు తప్పకుండా నమోదు చేయాలని ఆయన సూచించారు పిల్లలకు చిరు దుకాణంలో ఉన్న చిప్స్ ప్యాకెట్లు ఇతర వస్తువులు తినకుండా జాగ్రత్తగా చూసుకోవాలి విధి నిర్వహణలో భాగంగా ప్రతి ఒక్కరూ వైద్య సిబ్బంది సమయపాలన దిశగా విధులకు రావాలని పల్లె ప్రాంతంలో ఆరోగ్య కార్యకర్తలు సబ్ సెంటర్లలో ప్రతి ఒక్కరు ఉండే విధంగా చూడాలని సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# మేము సైతం వరద బాధితులకు అండగా

## వరద బాధితులకు రాయచోటి ఎలక్ట్రానిక్ మీడియా చిరు సాయం



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 11: ఆదుకున్నందుకు జర్నలిస్టులకు,కృతజ్ఞతలు తెలిపిన రేగులంక వరద బాధితులు.కృష్ణా జిల్లా,అవనిగడ్డ మండలం పులిగడ్డ గ్రామం రేగులంక కు చెందిన వరద బాధితులు రాయచోటి ఎలక్ట్రానిక్ మీడియాను సంప్రదించగా దాతల సహకారంతో రేగులంక గ్రామస్తులకు అండగా నిలిచిన,జర్నలిస్టులు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, రేగులంక గ్రామం వరద నీటితో నిండిపోవడంతో అవస్థలు పడ్డ గ్రామస్తులు.

# ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి: ఏవో



(అమరాపురం) రాయల్ జర్నలిజం:ఖరీఫ్ 2024 సీజన్లో మండలంలోని రైతులు పొలాలను దుక్కి చేసుకొని పంటలు వేయని రైతులకు ప్రత్యామ్నాయం పంటగా ఉలవలు ప్రభుత్వం వారు 80% శాతం సబ్సిడీతో రైతులకు సాగు చేసుకొనుటకు రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ ఓ ప్రకటనలో తెలిపారు.వారు మాట్లాడుతూ 10 కిలోల ఉలవలు ఒక కిలో పూర్తి ధర 870 రూపాయలు ఉండగా 80% రాయితీతో 696/- రూపాయలు పోగా రైతులకు 174/- రూపాయలతో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కావున మండలంలోని దుక్కి దున్ని పంట వేయని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు.

# బాపట్ల జిల్లాకు కేంద్రం నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటాం

రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 11 : భారీ వర్షాలు వరద దాటికి నష్టపోయిన బాపట్ల జిల్లాకు కేంద్రం నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర కమిటీ బృందం అధికారి, ఎం ఓ ఏ డైరెక్టర్ వ్యాగ్ మోరే తెలిపారు. కేంద్ర బృందం బుధవారం బాపట్ల జిల్లాకు చేరుకుంది. వరద నష్టంపై వేమూరులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను బృందం పరిశీలించింది. నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నష్టం అంచనాలపై జిల్లా అధికారులతో కేంద్ర బృందం అధికారులు సమావేశం అయ్యారు. బాపట్ల జిల్లాలో అన్ని రకాలుగా జరిగిన నష్టం వివరాలను కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ తెలిపారు. వరద నష్టంపై ప్రాథమికంగా రూపొందించిన అంచనాల వివరాలను కేంద్ర బృందానికి నివేదించారు. వరద విపత్తుతో నష్టపోయిన వారిని కేంద్రం ప్రభుత్వం ఆదుకుంటుందని కేంద్ర బృందం అధికారి వ్యాగ్ మోరే చెప్పారు. ప్రత్యక్షంగా బాపట్ల జిల్లాలో పరిశీలించిన అంశాలను కేంద్రానికి నివేదిస్తామన్నారు. అన్ని విధాలుగా మేలు జరిగేలా చూస్తామన్నారు. నష్టం అంచనాలపై అధికారాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరద విపత్తును అధికారులు సమర్థంగా ఎదుర్కొన్నారని చెప్పారు. వరద విపత్తు బాపట్ల జిల్లాను తీవ్ర నష్టానికి గురిచేసిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురయడం, ప్రకాశం బ్యారేజీ నిర్మించిన తర్వాత మొదటి సారి కృష్ణా నది నుంచి 11.44 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని



కేంద్ర బృందానికి తెలిపారు. 18 ప్రాంతాలలో కరకట్ట బలహీనంగా ఉండడంతో లీక్ లు ఏర్పడిందన్నారు. వరద ధాటికి 24 లంక గ్రామాలు నీటిలో చిక్కుకున్నాయన్నారు. 30 వేల మంది ప్రజలు బాధితులుగా మారారని, 13 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తొమ్మిది వేల మందిని తరలించామన్నారు. తెలిపారు. 9,225 కుటుంబాలకు 63 బోట్ల ద్వారా భోజనం, మినరల్ వాటర్ బాటిల్స్, కేక్, బిస్కెట్లు తదితరమైనవి అందించామన్నారు. ఐదు రోజులపాటు వరద బాధితులకు వీటిని పంపిణీ చేశామన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు పలువురి ప్రాణాలను కాపాడారని తెలిపారు. వరద తగ్గడంతో యుద్ధప్రాతిపదికన రవాణా కొరకు రహదారుల పునరుద్ధరణ, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా పనులు చేపట్టామని కేంద్ర బృందానికి వివరించారు. వ్యవసాయ, ఉ ద్యానవన పంటలకు భారీగా నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. 32,771 మంది రైతులకు చెందిన 86,659 ఎకరాలలో వ్యవసాయ పంటలకు రూ.453 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. 8,468 మంది రైతులకు చెందిన 11,537 ఎకరాలలో ఉద్యాన పంటలకు రూ.129 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. 7,943 గృహాలు నీట మునిగాయని, రూ.952 కోట్లు నష్టం జరిగిందన్నారు. 202 కిలోమీటర్ల మేర పంచాయతీ రహదారులు దెబ్బతిన్నగా నష్టం విలువ రూ.96.23 కోట్లు ఉ న్నట్లు గుర్తించామన్నారు. ఆర్ అండ్ బి రహదారులు 191 కిలోమీటర్ల మేర దెబ్బతినగా రూ.382.54 కోట్లు నష్టం జరిగిందన్నారు. రెండు సబ్ స్టేషన్లు నీట మునిగి విద్యుత్ పరివర్తకాలు దెబ్బతినగా రూ.1.17 కోట్లు నష్టం జరిగినట్లు గుర్తించామన్నారు. 10 పశువులు మృతి చెందాయన్నారు. 888 ఎకరాలలో ఆక్వా సాగు దెబ్బతినగా రూ.10.17 కోట్ల మేర నష్టం జరిగిందన్నారు. 25 పాఠశాలల భవనాలు దెబ్బతినగా రూ.3.83 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. ప్రాథమికంగా సర్వే నిర్వహించి అంచనాలు రూపొందించామన్నారు. బాపట్ల జిల్లాలో జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదించి ఆదుకునేలా సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కేంద్ర బృందం అధికారులు ఢిల్లీకి చెందిన ఎంఓఎఫ్ కన్సల్టెంట్ కౌల్, ఢిల్లీకి చెందిన ఎం ఓ ఆర్ డి డిప్యూటీ సెక్రటరీ ప్రదీప్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దివారిపాలెం గ్రామంలో టిడిపి పార్టీ జెండా ఆవిష్కరణ



రాయల్ జర్నలిజం (కాకుమాను) మండల పరిధి గ్రామంలోని పెద్దివారిపాలెం లో తెలుగుదేశం పార్టీ నూతన జెండా ఆవిష్కరణ గ్రామ పెద్దలు బుధవారం జరిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు జండా ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామంలో మొదటిసారిగా టిడిపి జెండా ను ఆవిష్కరించటం గర్వకారణంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామాభివృద్ధికి తోడ్పడతాయని, కూటమి ప్రభుత్వం ద్వారా తమ గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని గ్రామ పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముత్తవరపు వెంకయ్య చౌదరి, మాజీ సర్పంచ్, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ నాయకులు చెంచు బసవ పూర్ణయ్య తదితరులు దివంగత నేత, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులునందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.


# కేజీబీవీ పాఠశాలలలోకి ఇతరులను అనుమతించరాదు



- ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు 100% ఉండాలి
- విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం రాయచోటి, సెప్టెంబర్ 11: కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలోకి బయటి వ్యక్తులను అనుమతించినట్లయితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి కేజీబీవీ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి కేజీబీవీ, ఆంధ్ర ప్రదేశ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సిబ్బందికి సంబంధించిన కుటుంబ సభ్యులు కాని బయట వ్యక్తులను పాఠశాలలలోకి అనువదించరాదన్నారు. ఈమధ్య లక్కిరెడ్డిపల్లె అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని అలాంటి సంఘటనలు ఎక్కడా పునరావతం కాకుండా కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపల్ లు జాగ్రత్తగా ఉండాలన్నారు. బాలికల వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో ఎటువంటి సమస్యలు తలెత్తిన ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. కేజీబీవీ పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ లలో విద్యార్థుల అటెండెన్స్ 100% ఉండేటట్లు ప్రధాన ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఇకనుంచి అటెండెన్స్ తక్కువ ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలలో డ్రాప్స్ ఔట్స్ ఒకరు కూడా ఉండకుండా చర్యలు చేపట్టాలని ప్రిన్సిపల్ లకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ప్రతి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరుగుతుందని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేజీబీవీ, గురుకుల పాఠశాలలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వహించి తమ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ నదియా దేవి, కేజీబీవీ పాఠశాలలు, ఆంధ్ర ప్రదేశ్ మోడల్ స్కూల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు రోజులుగా పూజలు అందుకుంటున్న బొజ్జ గణపయ్యలు



రామసముద్రం. సెప్టెంబర్ 11 రాయల జర్నలిజం. మండల కేంద్రంలోవినాయక చవితి సందర్భంగా వినాయకుడు విగ్రహాలకు గత ఐదు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వాల్మీకి వీధిలో బుధవారం స్వామివారికి అభిషేకాలు నిర్వహించి భక్తులో స్వామివారిని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మహా మంగళహారతి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం దగ్గర స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయం వద్ద భజన కార్యక్రమాలు నిర్వహించారు.

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణను నిరసిస్తూ ముస్లిం మైనార్టీలు కేంద్ర ప్రభుత్వానికి మెయిల్



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 11: వక్ఫ్ బోర్డు చట్టసవరణను నిరసిస్తూ బుధవారం స్థానిక సహారా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని షాహీ జమియా మసీద్ ముందు పలువురు ముస్లిం మైనార్టీలు తమ టచ్ సెల్ ఫోన్ల ద్వారా 'వుయ్ రిజెక్ట్ వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్-2024'అని మెయిల్ ద్వారా వక్ బోర్డు చట్ట సవరణను నిరసిస్తూ, తమ తిరస్కారాన్ని జాయింట్ పార్లమెంటరీ కమిటీని తెలియజేశారు. ఈ సందర్భంగా సహారా వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును అన్ని రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు వ్యతిరేకించారని,ప్రతిపాదిత బిల్లు వక్ఫ్ సంస్థలను దెబ్బతీసేలా ఉందని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోసహారా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి షేక్ ఆఫ్తాబ్, ఫర్హాన్ , మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి సాగీర్ , ఇమ్రాన్, సమీవుల్లా, అక్బర్ అలీ సుఫియాన్, పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

-అన్నమయ్య జిల్లా హ్యూమన్ రైట్స్అధ్యక్షుడు సాయి కుమార్.

-నిబంధనలు తుంగలో తొక్కి అధిక మోతాదులో ప్లాస్టిక్ వినియోగం.

-చైనా నుంచి దిగుమతి చేసుకున్న కెమికల్స్ వినియోగం.

-ఫుడ్ ప్రాసెసింగ్ అధికారులు చెకింగ్ వస్తున్న సమయంలో మూకుమ్మడిగా దుకాణాలు బంద్.




రాయల్ జర్నలిజం,రాయచోటి, సెప్టెంబర్11:వాటర్ ప్లాంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ స్టూడెంట్ సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్ డిమాండ్ చేశారు. జిల్లాలోని రాయచోటి పట్టణంలోని జగదాంబ సెంటర్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ముందు వైపున ఉన్న అమ్మ వాటర్ ప్లాంట్ , హిమాలయ వాటర్ , రాజధాని వాటర్ ప్లాంట్, రాజమాత వాటర్ ప్లాంట్,ప్యాకెట్ నాణ్యత లేకుండా ఉప్పునీటిలో కలపకూడని పౌడర్లు,కెమికల్స్ మరియు టేస్టీ సుగర్స్ కలుపుతూ ప్రజలకు సరఫరా చేసస్తూ రాయచోటిలో లో ఉన్న ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న వాటర్ ప్లాంట్ యాజమాన్యంపై తక్షణం మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి. ఎంత క్వాలిటీ ఉంది, ఎంత సరిపడా ప్యూరిఫైయర్ చేస్తున్నారు ఎంతవరకు వీరికి పర్మిషన్ ఉంది అనే విషయాలన్నింటిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో అనేకసార్లు కంప్లైంట్ ఇచ్చిన వీళ్ళ మాములు వీళ్ళకి ముట్టడంతో మున్సిపల్ కమిషనర్ స్పందించడం సిబ్బంది కూడాఅటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. చర్యలు తీసుకోలేనిపక్షంలో సోమవారం జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు.

# నాపై జరిగింది హనీట్రాప్.. కోర్టులో ఆదిమూలం పిటిషన్




అమరావతి : టీడీపీ బహిష్కృత నేత, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టేయాలని పోలీసులను ఆదేశించాలంటూ సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆరోపణలపై ఎలాంటి ప్రాథమిక విచారణ జరపకుండా.. ఆరోపణల్లో నిజానిజాలు శోధించకుండా పోలీసులు కేసు నమోదు చేశారని కోనేటి ఆదిమూలం ఆరోపించారు. జులై, ఆగస్ట్ నెలల్లో ఘటన జరిగితే ఇంత ఆలస్యంగా ఇప్పుడెందుకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని పిటిషన్లో పేర్కొన్నారు. తనపై జరిగింది హనీట్రాప్ అంటూ ఆదిమూలం పిటిషన్లో పేర్కొన్నారు. 72 ఏళ్ల వయసులో తాను గుండెకు స్టెంట్ వేయించుకున్నానని పిటిషన్లో పేర్కొన్నారు. మహిళ చేసిన ఆరోపణల్లో నిజానిజాలు తేల్చకుండా పోలీసులు కేసు నమోదుచేశారని.. దీనిని కొట్టివేసేలా ఆదేశించాలని పిటిషన్లో కోరారు.


**బాధిత మహిళ సంచలన ఆరోపణలు**

సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనను బెదిరించి లొంగదీసుకున్నారంటూ ఓ మహిళా నేత ఇటీవల ఆరోపణలు చేశారు. లైంగిక వేధింపులకు సంబంధించి హైదరాబాద్లో ప్రెస్ మీట్ పెట్టి వీడియోలు విడుదల చేశారు. కుటుంబాన్ని అంతం చేస్తానని బెదిరించి.. తనపై అత్యాచారం చేశారంటూ బాధితురాలు ఆరోపించారు. ఈ విషయాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్లకు కూడా తెలియజేశానని చెప్పారు. అలాగే తనపై తిరుపతిలోని ఓ హోటల్లో అఘాయిత్యం జరిగిందంటూ తిరుపతి ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**ఇప్పటికే సస్పెన్షన్ వేటు**

ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వీడియోలు విడుదల కావటంతో టీడీపీ అధిష్టానం అప్రమత్తమైంది. ఈ వ్యవహారాన్ని సీరియస్గా పరిగణించిన చంద్రబాబు నాయుడు.. కోనేటి ఆదిమూలాన్ని టీడీపీ నుంచి సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఇక అధినేత ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు.. కోనేటి ఆదిమూలాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఘటన వెనుక తన తప్పులేదని కోనేటి ఆదిమూలం చెప్తున్నారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేక వైసీపీ చేసిన కుట్ర అంటూ ఆరోపిస్తున్నారు. తాజాగా ఇది హనీట్రాప్ అంటూ హైకోర్టులో పిటిషన్ వేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## 5ఎర్ర చందనం దుంగలతో పాటు కారు స్వాధీనం



రాయల్ జర్నలిజం సానిపాయి సెప్టెంబర్ 11: సుండపల్లి మండలంలోసానిపాయి రేంజ్ పరిధిలోని క్వారీ పాయింట్ దగ్గర మహీంద్రా రెనాల్ట్ లోగాన్ కారులో ఎర్రచందనం దుం గలు లోడు వేయుచుండగా వారిని పట్టుకొనుటకు ప్రయత్నించగా ఇద్దరు స్మగ్లర్లు పారిపోయి నట్లు సానీపాయి రేంజర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు శేషాచలం అడవుల నుండి అక్రమంగా ఎర్రచందనం దుంగలు నరికి రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు ఆ ప్రాంతంలో తనిఖీలు ముమ్మరం చేస్తుండగా వీరబల్లి క్వారీ పాయింట్ దగ్గర ఎర్రచందనం రవాణా చేస్తుండడంతో దాడులు చేయడంతో స్మగ్లర్లు పరారయ్యారని కేఏ04 ఎం ఈ 0510 నెంబరు గల కారును స్వాధీనం చేసుకుని అందులో ఉన్న 5 ఎర్రచందనం దుంగలు. వాహనాన్ని రేంజి కార్యాలయానికి చేర్చి కేసు దర్యాప్తు చేసి ముద్దాయిలు ను పట్టుకుంటామన్నారు. దుం గల విలువ రెండు లక్ష రూపాయలు ఉంటుందన్నారు ఈ దాడిలో సానిపాయ ఎఫ్ ఎస్ ఓ శ. రజని ఎఫ్ బి ఓ . అనిల్ కుమార్, సాని పాయి ఎఫ్ బి ఓ లీలా శ్రీహరి, దిన్నెల ఎఫ్ బి ఓ . యం. సునీర్ బాషా మరియు బేసు క్యాంపు, స్ట్రైక్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆనాటి ఉగ్రదాడిని కెమెరాలో బంధించి.. శిథిలాల కింద నిర్జీవంగా మిగిలి: 9/11 దాడి ఫొటో వైరల్

వాషింగ్టన్: అమెరికా చరిత్రలో అత్యంత విషాదకర ఘటనగా మిగిలిన వరల్డ్ ట్రేడ్ సెంటర్పై ఉగ్రవాదుల దాడి ఘటన జరిగి ఈ రోజుకు 23 ఏళ్లు పూర్తయింది. ఆనాడు ఉగ్రదాడి తర్వాత కుప్పకూలుతోన్న టవర్ ఫొటో తాజాగా వైరల్ అవుతోంది. ఆ భయానక ఘటనను తన కెమెరాలో బంధిస్తూ..ఆ జర్నలిస్టు కూడా ప్రాణాలు కోల్పోయాడు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం. ఫొటో జర్నలిస్టు బిల్ బిగ్గార్ట్ .. విపత్కర పరిస్థితుల్ని లెక్క చేయకుండా ఆ దృశ్యాలను తన కెమెరాలో బంధించేవారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్పై దాడి చిత్రాలను తీసేందుకు ఘటన జరిగిన ప్రాంతానికి అతి దగ్గరగా వెళ్లారు. అప్పుడే తన భార్యతో మాట్లాడిన ఆయన.. తాను సురక్షితమేనని చెప్పారు. న్యూయార్క్ పోస్టులో పనిచేస్తోన్న మరో జర్నలిస్టు.. ఆ రోజు బిల్ను చూశారు. ఇతర జర్నలిస్టుల మాదిరిగా కాకుండా బిల్ ఆ టవర్లకు అత్యంత దగ్గరగా నిల్చున్నారని చెప్పారు. అగ్నిమాపక సిబ్బంది కంటే కూడా ఘటనాస్థలానికి సమీపంలోకి వెళ్లారని తెలిపారు. తొలుత నార్త్ టవర్ ధ్వంసమైంది. ఆ తర్వాత సౌత్ టవర్ కుప్పకూలడం ప్రారంభమైంది. ఆ దుమ్ము, కూలుతున్న నిర్మాణాల దృశ్యాలను అతడు తీశాడు. ఆ రోజు పరిస్థితి తీవ్రతను వెల్లడి చేసేలా మరికొన్ని చిత్రాలు తీద్దామని



అక్కడే నిల్చొని ఉన్న బిల్పై.. 5 లక్షల టన్నుల గ్లాస్, కాంక్రీట్, స్టీల్ పడిపోయింది. సహాయక చర్యల్లో భాగంగా ఆ విషాదం జరిగిన నాలుగు రోజులకు శిథిలాల నుంచి అతడి మృతదేహాన్ని వెలికితీశారు. ఆ దుర్ఘటనను కవర్ చేస్తూ..చనిపోయిన ప్రొఫెషనల్ జర్నలిస్టుగా ఆయన చరిత్రలో మిగిలిపోయారు. కానీ ఆనాటి దాడిని ప్రతిబింబించేలా ఆయన తీసిన చిత్రం మాత్రం 23 ఏళ్ల తర్వాత కూడా సజీవంగా ఉంది.

## వరద బాధితులకు ఏపీ విద్యుత్ ఇంజినీర్లు రూ.10.61 కోట్ల విరాళం

అమరావతి: ఏపీలో వరద బాధితులకు ఆపన్నహస్తం అందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులు ముందుకొస్తున్నారు. ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు విరాళాలు ప్రకటించారు. తాజాగా ఏపీ విద్యుత్ ఇంజినీర్ల అసోసియేషన్, విద్యుత్ ఉద్యోగుల ఐకాస సంయుక్తంగా రూ.10,61,18 ,694 విరాళంగా ఇచ్చారు.

# జగన్ స్ట్రాంగ్ వార్నింగ్ - సేమ్ రిపీట్, అందుకే దాడి..!



అమరావతి : మాజీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు చేసారు. అసలు ఏపీలో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. తుఫాను వస్తుందని ముందచే చెప్పినా చంద్రబాబు పట్టించుకోలేదని..ఫలితంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు.తన ఇంటికి రక్షించుకోవటం కోసం విజయవాడను ముంచారని ఆరోపించారు. చంద్రబాబు బోట్ల రాజకీయం చేస్తున్నారని..ఎవరి హయాంలో బోట్లుకు అనుమతి ఇచ్చారని జగన్ ప్రశ్నించారు. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వానికి జగన్ హెచ్చరిక చేసారు.గుంటూరు జైలులో నందిగం సురేష్ ను జగన్ పరామర్శించారు. తుఫాను పైన హెచ్చరికలు ఉన్నా చంద్రబాబు ముందస్తు చర్యలు తీసుకోని కారణంగానే పెద్ద సంఖ్యలో ప్రాణ నష్టం జరిగిందన్నారు. ఇన్ని లక్షల మంది ఇబ్బందులకు కారకులయ్యారని ఆరోపించారు. వరద నిర్వహణ పైన ఫోకస్ చేసి ఉంటే ఈ స్థాయిలో నష్టం జరిగేది కాదన్నారు. వరదల్లో తన వైఫల్యం కప్పి పుచ్చుకోవటానికి నాలుగేళ్ల క్రితం టీడీపీ కార్యాలయం పైన జరిగిన దాడి కేసులో సంబంధం లేని మాజీ ఎంపీ నందిగం సురేష్ ను అరెస్ట్ చేసార్నారు.టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నేత పట్టాభి తనను అసభ్యంగా దూషించటంతో తనను అభిమానించే వారు ఆ పార్టీ కార్యాలయం పైకి వెళ్లారన్నారు. ఆ రకంగా తిడితే కడుపు మండదా అని ప్రశ్నించారు. అయినా, తాను వారి పైన 41ఏ నోటీసులు ఇచ్చి కోర్టులో ప్రవేశ పెట్టామని జగన్ గుర్తు చేసారు. ఆ కేసులో నందిగం సురేష్ కు అసలు సంబంధం ఏంటని ప్రశ్నించారు. రెడ్ బుక్ పెట్టుకోవటం ఘనకార్యం కాదన్నారు. ఇదే తరహా సంప్రదాయం కొనసాగితే ఇదే జైల్లో తరువాతి కాలంలో ఎవరు ఉంటారో గుర్తు పెట్టుకోవాలని జగన్ హెచ్చరించారు.బుడమేరు గేట్లు ఎత్తి విజయవాడను ముంచేసారని విమర్శించారు. ప్రకాశం బ్యారేజీకి వచ్చిన బోట్ల అంశంలో రాజకీయం చేస్తున్నారని..ఆ బోట్లు టీడీపీ నేతలకు చెందినవేనని జగన్ స్పష్టం చేసారు. వాస్తవాలు వక్రీకరించి..ఎవరూ వరదల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా ఉండేందుకే ఈ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఏ రకంగా వేధించినా తాము ప్రజల వైపే నిలబడతామని జగన్ తేల్చి చెప్పారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని మండిపడ్డారు. అక్రమ అరెస్టుల సంప్రదాయం కొనసాగితే సునామీగా మరి మీ పార్టీకే నష్టం చేస్తుందని జగన్ హెచ్చరించారు.

# ఏపీకి పొంచి ఉన్న ముప్పు?



అమరావతి :వర్షాలు, వరదల నుంచి ఏపీ, తెలంగాణ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. వరదలవల్ల భారీగా నష్టపోయిన రెండు రాష్ట్రాలను ఆదుకునేందుకు అనేకమంది ముఖ్యమంత్రుల సహాయ నిధులకు విరాళాలను అందజేస్తున్నారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బస్సునే ఇంటిగా చేసుకొని, కలెక్టరేట్ నే సచివాలయంగా మార్చుకొని అధికారులచేత పనిచేయించారు. తాను కూడా దగ్గరుండి సహాయక కార్యక్రమాలను పర్యవేక్షించి దాదాపు పది రోజుల తర్వాత ఇంటికి చేరుకున్నారు.

**ఇప్పటికే ఆరెంజ్ అలెర్ట్ జారీ**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కూడా తీరం దాటింది. ఏపీ, ఒడిసాలపై దీని ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రధానంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలను హెచ్చరించింది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలకు ఇప్పటికే ప్రభుత్వం ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. అతి భారీ వర్షాలకు అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

**గంటకు 30 కిలోమీటర్ల వేగంతో గాలులు**

కోస్తాలో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. కృష్ణా, ఎన్టీఆర్, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో మోస్తరు వానలు పడే అవకాశం ఉంది. ఇక్కడ ఇప్పటికే ఎల్లో అలర్ట్ జారీచేశారు. నైరుతి నుంచి గంటకు 30 కిలోమీటర్ల వేగంగో గాలులు వీస్తున్నాయి. సాయంత్రం సమయంలో కూడా గంటకు 30 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. విశాఖపట్నం తుపాను హెచ్చరికల కేంద్రం అంచనా ప్రకారం తక్కువ సమయంలో అధిక వర్షపాతం నమోదవడానికి అవకాశం ఉంది. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో అధికారులను అప్రమత్తం చేశారు.

# రేవంత్ మంత్రివర్గంలోకి ఆ అయిదుగురు - ముహూర్తం ఫిక్స్..!



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా టీపీసీసీ చీఫ్ ఖరారు కావటంతో ఇప్పుడు రేవంత్ మంత్రివర్గ విస్తరణ పైన ఫోకస్ చేసారు.తాజాగా అసెంబ్లీ కమిటీలను ప్రకటించారు. నామినేటెడ్ రెండో దశ పదవులకు ముందే మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని భావిస్తున్నారు. తాజా ఢిల్లీ పర్యటనలో ఈ మేరకు ఆమోదం తీసుకోనున్నారు. కొత్తగా మంత్రులయ్యే వారి విషయం లోనూ నిర్ణయం జరిగినట్లు తెలుస్తోంది.

**ఢిల్లీకి రేవంత్ :** ముఖ్యమంత్రి రేవంత్ మంత్రివర్గ విస్తరణ...నామినేటెడ్ పదవుల భర్తీ పూర్తి చేయాలని భావిస్తున్నారు. పార్టీ అధినాయకత్వం సుదీర్ఘ కసరత్తు తరువాత టీపీసీసీ చీఫ్ గా మహేష్ కుమర్ గౌడ్ ను నియమించింది. ఇక, మంత్రివర్గ విస్తరణ పైన ఇప్పటికే చర్చలు జరిగాయి. పోటీ ఎక్కువగా ఉండటంతో హైకమాండ్ ఆచి తూచి అడుగులు వస్తోంది. సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్తున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో రేపు భేటీ కానున్నారు. వరద నష్టం అంచనా విరాలు చెప్పి కేంద్ర సాయం కోరనున్నారు. ఇప్పటికే వరద నష్టం పై కేంద్రానికి లేఖ రాసారు.

**మంత్రివర్గ విస్తరణ:** తెలంగాణలో రూ 5,400 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమికంగా అంచనాకు వచ్చింది. ఇక..ఈ సారి పర్యటనలో మంత్రివర్గ విస్తరణ కు ఆమోదం వస్తుందని అంచనా వేస్తున్నారు.మంత్రుల రేసులో ఆదిలాబాద్ నుంచి గడ్డెం బ్రదర్స్, మంచిర్యాల నుంచి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ఉన్నారు. వీరితో పాటు నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

**మంత్రులయ్యేదెవరు:** మహబూబ్ నగర్ నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరికి ముదిరాజ్ కోటాలలో ఖాయమని చెబుతున్నారు మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ పదవులను ఆశిస్తున్నా ఎవరికి దక్కుతుందనేది చూడాల్సి ఉంది. అయితే, ఆరు పదవులు ఖాళీ ఉన్నా..అయిదుగురికి అవకాశం కల్పించాలని నిర్ణయించినట్లు సమాచారం. గ్రేటర్ హైదరాబాద్ తో పాటుగా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే మంత్రివర్గం..నామినేటెడ్ పదవుల ను భర్తీ చేయటం ద్వారా పూర్తి స్థాయిలో జోష్ వస్తుందని భావిస్తున్నారు. దీంతో, దసరా లోగానే మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే అంచనాలు వ్యక్తం

# రెంటికి చెడ్డ రేవడిలా పోతుల సునీత!



అమరావతి : రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరు చెప్పలేం. అధికారంలో ఉన్నంత వరకు పార్టీ అధినేతలకు జై కొట్టే నేతలు ఒక్కసారి ఓడిపోతే మాత్రం యూ టర్న్ తీసుకుంటారు.ఏ నోటితో అయితే పొగిడారో అదే నోటితో విమర్శలు చేయడమే కాదు పార్టీని వదిలి వెళ్లిపోతారు. తాజాగా ఏపీలో వైసీపీలో ఇదే జరుగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గోడ మీద ఉన్న పిల్లులాంటి నేతలంతా పార్టీని వీడుతున్నారు. పోతుపోతు ఓ రాయి వేసి పోతున్నారు.అయితే తాజాగా వైసీపీని వీడి టీడీపీలో చేరేందుకు రెడీ అయిన సునీత రాకను తెలుగు తమ్ముళ్లు వ్యతిరేకిస్తున్నారు. చీ పార్టీ కష్టకాలంలో ఉండగా, ఆదుకోవాల్సిన ఎమ్మెల్సీ అప్పుడు పార్టీని వీడి ఇప్పుడు అధికారంలోకి రాగానే తిరిగి సొంతగూటికి ఎలా వస్తారని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా చీరాల టీడీపీ నేతలు వ్యతిరేక గళం వినిపిస్తుండటంతో ఆమె చేరిక ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది.చంద్రబాబును నమ్ముకుని ఎమ్మెల్సీ పదవికి, వైసీపీకి రాజీనామా చేశారు సునీత. అయితే తనను వైసీపీకి రాజీనామా చేసేలా ప్రోత్సహించిన ఓ మంత్రి ఇప్పుడు పార్టీలో చేరిక విషయంలో ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. అందుకే భారం అంతా చంద్రబాబుపై వేశారట సునీత. టీడీపీ అధినేతను కలిసేందుకు కొంతకాలంగా ప్రయత్నిస్తున్న బాబు అపాయింట్‌మెంట్ దొరకని పరిస్థితి ఉందట. దీంతో సునీత పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా ఉందని చీరాల రాజకీయాల్లో చర్చ జరుగుతోంది.మాజీ మంత్రి, దివంగత పరిటాల రవీంద్ర అనుచరులుగా పోతుల సునీత, ఆమె భర్త సురేశ్‌కు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉంది. పాలమూరు జిల్లా అలంపూర్ నుంచి జడ్పీటీసీగా ఎన్నికైన సునీత ఆ తర్వాత రాయలసీమ

# మూడు నెలల వరకు స్థానిక ఎన్నికలు లేనట్టే! కోర్టు కీలక ఆదేశాలు




హైదరాబాద్ : తెలంగాణలో బీసీ కులగణనకు సంబంధించి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. 3 నెలల్లో బీసీ కుల గణనను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.బీసీ కుల గణన చేసి నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని బీసీ సంఘం నేత ఎర్ర సత్యనారాయణ 2019లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్ పై పలుమార్లు వాదనలు జరిగాయి. తాజాగా ఈ పిటిషన్ పై మంగళవారం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బెంచ్ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున న్యాయవాది నాగుల శ్రీనివాస్ యాదవ్ వాదనలు వినిపించారు. బీసీ కుల గణనపై సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని అన్నారు. అయితే ఈ పిటిషన్ పై గత విచారణ సందర్భంగా ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో.. దీనిపై ఆదేశాలు వచ్చేవరకు స్థానిక సంస్థలు జరగబోవన్న ప్రచారం జరుగుతోంది.

# ఏపీలో వరద సాయంపై ప్రభుత్వం ఫోకస్.. బాధితులకు రూ.25,000 సాయం



అమరావతి : విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల బాగా నీటమునిగిన ఇళ్లకు రూ.25 వేలు, కొంత వరకు మునిగిన ఇళ్లకు రూ.10 వేల సాయం అందించనున్నట్టు తెలుస్తోంది.ఆటోలు, ట్యాక్సీల రిపేర్లకు రూ.10 వేలు, బైకులకు రూ.3 వేల చొప్పున ఇచ్చే అవకాశం ఉంది.పంటలకు గతంలో ఇస్తున్న పరిహారాన్ని పెంచి ఇవ్వనున్నట్టు సమాచారం. దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వం తన ఆర్థిక వెసులుబాటు ఆధారంగా ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. వరద నష్టం, అంచనాలపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. అటు కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సాయంపై రెండు రోజుల్లో క్లారిటీ రానుంది.సీఎం చంద్రబాబు ఇవాళ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. తొలుత ఏలూరు జిల్లా కైకలూరులోని వరద ప్రభావిత ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలిస్తారు. అనంతరం పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఆకివీడు మండలంలోని ఉప్పుటేరు ప్రాంతాన్ని పరిశీలించి రైతులతో సమావేశం అవుతారు. ఆ తర్వాత కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గంలోని రాజుపాలెంలో పొలాలను పరిశీలిస్తారు.అటు తెలుగు రాష్ట్రాల్లోని వదర ప్రభావిత ప్రాంతాల్లో ఇవాళ, రేపు కేంద్ర బృందాలు పర్యటించనున్నాయి. కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సారథ్యంలో రెండు బృందాలు ఏపీకి రానున్నాయి. ఇవాళ కృష్ణా, బాపట్ల, రేపు ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పర్యటిస్తాయి. కేంద్ర హెూంశాఖ జాయింట్ సెక్రటరీ కీర్తి ప్రతాప్‌సింగ్ నేతృత్వంలోని బృందం తెలంగాణలోని ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో పర్యటించనుందింది.

# హైజాకైన విమానంలోనే 'ప్రపంచ కరెన్సీ కింగ్': గుర్తించని ఉగ్రవాదులు



న్యూఢిల్లీ : 'కాంధార్ హైజాక్' వ్యవహారంలో అత్యంత ఆసక్తికరమైన కోణం తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రపంచంలో వినియోగించే 90 శాతం కరెన్సీ ముద్రణకు మెటీరియల్ సరఫరా చేసే ఓ వ్యాపారవేత్త ఆ విమానంలోనే ఉన్నాడు.అదృష్టవశాత్తూ హైజాకర్ల దృష్టి ఆయనపైకి మళ్లలేదు. దీంతో ఆ కుబేరుడు ప్రాణాలతో బయటపడ్డాడు.కాఠ్‌మాండ్ నుంచి 1999 డిసెంబర్ 24న బయల్దేరిన విమానం కొద్దిసేపటికే హైజాక్‌కు గురైంది. ఈ విమానంలో రాబర్టో గియోరి అనే పెద్దమనిషి కూడా ఉన్నారు. ఈ విషయం బయటకు వస్తే ప్రపంచంలోని 70 దేశాల్లో గగ్గోలు రేగేది. ఎందుకంటే.. ఈ స్విస్‌-ఇటాలియన్ వ్యాపారవేత్త యూకేలో నిర్వహించే 'డె లా ర్యూ' అనే కంపెనీ ప్రపంచంలో వినియోగించే 90 కరెన్సీ నోట్ల ముద్రణకు కీలక మెటీరియల్ సరఫరా చేస్తుంది. దాదాపు 70కి పైగా దేశాలు తమ నోట్లను ఈయన కంపెనీలోనే మెటీరియల్ వాడే ప్రింటింగ్ చేసేవారు. అంతేకాదు.. స్విట్జర్లాండ్‌లో అత్యంత ధనికుల్లో ఆయన కూడా ఒకరు.రాబర్టో తన భాగస్వామి క్రిస్టినా కలాబ్రెసితో కలిసి కాఠ్‌మాండ్‌లో హాలిడే వెకేషన్స్ ముగించుకొని తిరిగివస్తుండగా.. ఆయన ప్రయాణిస్తున్న ఐసీ 814ను పాక్ ఉగ్రవాదులు హైజాక్ చేశారు. దీంతో ఉగ్రవాదుల డిమాండ్లు ఆమోదించాలంటూ భారత్‌పై అంతర్జాతీయస్థాయిలో ఒత్తిడి పెరగటానికి రాబర్టో కూడా ఒకరకంగా కారణమయ్యారు. స్విట్జర్లాండ్ రాబర్టో కోసం ప్రత్యేకంగా ఓ బృందాన్ని కాంధార్‌కు పంపింది. వాస్తవానికి నాడు హైజాకర్లు 200 మిలియన్ డాలర్ల నగదు కూడా డిమాండ్ చేశారు. వారు బంధించిన వ్యక్తే ప్రపంచంలోని అత్యధిక దేశాలకు కరెన్సీ ముద్రిస్తాడని వారికి ఆ సమయంలో తెలియదు. ఈ విషయాన్ని 2000 సంవత్సరంలో టైమ్స్ పత్రిక ప్రచురించింది.'డె లా ర్యూ' కంపెనీ కరెన్సీల్లో వినియోగించే రహస్య థ్రెడ్, సెక్యూరిటీ హెూలోగ్రామ్‌లను ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంక్‌లకు సరఫరా చేస్తుంది. ఈ సంస్థ 2016 వరకు భారత్‌కు వీటిని సరఫరా చేసేది. ఆ ఏడాది ఈ సంస్థ పేరు పనామా పేపర్స్‌లో కూడా వచ్చింది. భారత్‌లో బ్యాంకు నోట్ల కాంట్రాక్ట్ పొందేందుకు ఇక్కడ ఒకరికి కమిషన్ చెల్లించినట్లు కూడా దానిలో పేర్కొన్నారు.2010లో ఈ సంస్థ భారత్‌కు సరఫరా చేసిన వాటర్ మార్క్ పేపర్‌లో లోపాలు బయటపడటం వివాదాస్పదమైంది. అంతర్గత దర్యాప్తులో ఇవి బయటపడ్డాయి. ఈ సంస్థ ఉద్యోగులే తప్పుడు సర్టిఫికెట్లను రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సమర్పించినట్లు తేలింది. ఈ విషయాన్ని బ్రిటన్ ఏజెన్సీలు భారత్‌కు తెలియజేశాయి. ఆ తర్వాత ఈ సంస్థను ప్రభుత్వం బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది. 2011లో ఈ సంస్థకు సెక్యూరిటీ క్లియరెన్స్ ఇచ్చేందుకు హెూంశాఖ నిరాకరించింది. కానీ, 2012లో నాటి ఫైనాన్స్ సెక్రటరీ అరవింద్ మాయారామ్ ఈ సంస్థ నుంచి కరెన్సీలో వాడే భారత్ సెక్యూరిటీ థ్రెడ్స్ కొనుగోలు చేసేందుకు ఆమోద ముద్ర వేశారు. ఎటువంటి టెండర్ ప్రక్రియను ఇందుకోసం నిర్వహించలేదు. ఈ విషయంపై 2017లో సీబీఐ దర్యాప్తు చేపట్టింది. ఈ చర్య నేరపూరితమని తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది.

# తప్పు చేశానని భావిస్తున్న గల్లా జయదేవ్.. సరి చేయనున్న చంద్రబాబు



అమరావతి : చంద్రబాబు ఇటీవల బిజీ అయ్యారు. విజయవాడకు వరదలు రావడంతో స్వయంగా రంగంలోకి దిగారు. విజయవాడ కలెక్టరేట్లో బస చేసి బాధిత ప్రాంతాలను సందర్శించారు.వరద బాధితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. సాధారణ పరిస్థితి వచ్చేవరకు తాను అక్కడే ఉంటానని చెప్పుకొచ్చారు. అన్నట్టుగానేఅక్కడే ఉండి సహాయ చర్యలను పర్యవేక్షించారు. అర్ధరాత్రి అపరాత్రి అని చూడకుండా బాధిత ప్రాంతాలను సందర్శించారు. ఇప్పుడు సాధారణ పరిస్థితికి విజయవాడ రావడంతో పాలనపై దృష్టి పెట్టారు చంద్రబాబు. రాజకీయ అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రధానంగా రాజ్యసభ సభ్యుల ఎంపిక పై దృష్టి పెట్టినట్లు సమాచారం. ఇటీవల వైసిపికి చెందిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు వైసీపీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. రాజ్యసభ స్థానాలతో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి సైతం వారు రాజీనామా చేశారు. ఆ రెండు స్థానాలు టిడిపికి దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో ఆశావహులు ఎవరికి వారే ప్రయత్నాలు మొదలుపెట్టారు. అవకాశం దక్కించుకోవాలని చూస్తున్నారు.

**కలిసొచ్చే అంశాలు అవే :** చంద్రబాబు రాజ్యసభ సభ్యుల ఎంపికపై దృష్టి పెట్టారు.ఈ నేపథ్యంలో ప్రధానంగా గల్లా జయదేవ్ పేరు వినిపిస్తోంది. దాదాపు గల్లా జయదేవ్ పేరు ఖరారు అయినట్లు సమాచారం. గత రెండుసార్లు లోక్సభకు ప్రాతినిధ్యం వహించడం, జాతీయస్థాయిలో పలుకుబడి ఉండడం, బిజెపి అగ్రనేతలతో సత్సంబంధాలు ఉండడం వంటి కారణాలతో గల్లా జయదేవ్ వైపు చంద్రబాబు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. దాదాపు ఆయన పేరు ఖరారు చేశారని.. ఒకటి రెండు రోజుల్లో అందుకు సంబంధించి ప్రకటన రానున్నట్లు సమాచారం.

**వరుసగా రెండుసార్లు ఎంపీగా :** 2014, 2019 ఎన్నికల్లో గుంటూరు పార్లమెంటు స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు జయదేవ్. ఆ రెండు ఎన్నికల్లోను గెలిచారు. 2019లో జగన్ ప్రభంజనంలో సైతం ఎదుర్కొని నిలబడ్డారు. కానీ వైసీపీ సర్కార్ జయదేవ్ పరిశ్రమలకు చాలా రకాల ఇబ్బందులు పెట్టింది. అందుకే ఈ ఫిబ్రవరిలో క్రియాశీలక రాజకీయాలకు జయదేవ్ గుడ్ బై చెప్పారు. పరిశ్రమల నిర్వహణపై దృష్టి పెడతానని ప్రకటించారు. అయితే కూటమి ప్రభుత్వం బంపర్ మెజారిటీతో గెలవడం, టిడిపి కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామి కావడంతో తాజాగా మనసు మార్చుకున్నారు.

**త్రుటిలో తప్పిన ఛాన్స్ :** వాస్తవానికి జయదేవ్ ఈసారి గుంటూరు ఎంపీగా పోటీ చేసి గెలిచి ఉంటే కేంద్రమంత్రి అయ్యేవారు. కానీ రాజకీయాలకు గుడ్ బై చెప్పడంతో ఆయన స్థానంలో పారిశ్రామికవేత్త పెమ్మసాని చంద్రశేఖర్ భర్తీ అయ్యారు. గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. ఏకంగా కేంద్ర మంత్రి అయ్యారు. అయితే ఇప్పుడు తొందరపాటు నిర్ణయం తీసుకున్నానని జయదేవ్ బాధపడుతున్నారు. పెద్దల సభకు వెళ్లడం ద్వారా ఆ తప్పిదాన్ని సరి చేసుకోవాలని చూస్తున్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# జగన్ కు షాక్.. వైఎస్సార్ సన్నిహిత నేత గుడ్ బై?



అమరావతి :వైసీపీకి మరో షాక్ తప్పదా? మరో సీనియర్ నేత పార్టీని వీడడం ఖాయమా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఎన్నికల ఫలితాల అనంతరం చాలామంది నేతలు పార్టీని వీడారు. విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని తొలుత వైసీపీకి గుడ్ బై చెప్పారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అనంతరం సినీ నటుడు అలీ సైతం తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని ప్రకటన ఇచ్చారు. కిలారు రోశయ్య, మద్దాలి గిరి, సిద్దా రాఘవరావు, తాజాగా మాజీ మంత్రి ఆళ్ల నాని వంటి వారు పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇంతవరకు ఏ పార్టీలో చేరకపోయినా వైసీపీని మాత్రం వీడారు. ఇతర పార్టీల్లో చేరకపోయినా తప్పుగా ఉండిపోవాలని భావిస్తున్నారు. అయితే తాజాగా జగన్ కు అత్యంత నమ్మకస్తుడిగా ఉన్న సామినేని ఉదయభాను సైతం పార్టీని వీడుతారని జోరుగా ప్రచారం సాగుతోంది. జగ్గయ్యపేట నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు ఉదయభాను. వైయస్ రాజశేఖర్ రెడ్డి కి అత్యంత సన్నిహిత నేత. చిరంజీవి కుటుంబంతో సైతం మంచి సంబంధాలు ఉన్నాయి. ఎన్నికల్లో జగ్గయ్యపేట నుంచి పోటీ చేసిన ఆయన 15 వేల ఓట్లతేడాతో ఓడిపోయారు. ఇప్పుడు పార్టీకి గుడ్ బై చెప్పాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**వ్యూహాత్మకంగా సైలెంట్ :** ఎన్నికల ఫలితాల అనంతరం సామినేని ఉదయభాను సైలెంట్ అయ్యారు. పార్టీ కార్యకలాపాలకు సైతం దూరంగా ఉన్నారు. పార్టీ మారాలన్న నిర్ణయంతోనే ఆయన అంటీ ముట్టనట్టుగా ఉన్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి గెలిచారు ఉదయభాను. సీనియర్ కావడంతో మంత్రి పదవి ఆశించారు. కానీ దక్కలేదు. విస్తరణలో అయినా చాన్స్ ఇస్తారని భావించారు. కానీ అక్కడ కూడా నిరాశే ఎదురైంది. ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన మెరుగైన ఓట్లు సాధించారు. మిగతా నియోజకవర్గాల్లో 50 వేల మెజారిటీలు దాటితే.ఇక్కడ మాత్రం15వేలకు తగ్గించగలిగారు సామినేని ఉదయభాను.

**వైసిపి ఆవిర్భావం నుంచి :** వైసీపీ ఆవిర్భావం నుంచి జగన్ వెంట అడుగులు వేశారు ఉదయభాను. అంతకుముందు వైయస్ రాజశేఖర్ రెడ్డి అనుచరుడిగా మారారు. ఆయనపై ఇష్టంతోనే జగన్ పిలుపుమేరకు వైసీపీలో చేరారు. జగన్ కు అత్యంత నమ్మకమైన నేతగా ఎదిగారు. కానీ జగన్ నుంచి ఆ స్థాయిలో మంచి ఆఫర్లు దక్కించుకోలేకపోయారు. ముఖ్యంగా మంత్రి పదవి కోసం ఎదురు చూశారు. జగన్ హామీ ఇచ్చి అమలు చేయలేకపోయారు. మంత్రి పదవి ఇప్పించలేకపోయారు. అప్పటినుంచి ఉదయభానులో ఒక రకమైన అసంతృప్తి నెలకొంది. ఇప్పుడు పార్టీకి ఘోర పరాజయం ఎదురు కావడంతో తనలోనున్న అసంతృప్తిని బయటపెట్టారు ఉదయభాను. ఆయన వైసీపీని వీడడం ఖాయమని ప్రచారం ప్రారంభమైంది.

**1999లో తొలిసారిగా ఎమ్మెల్యే :** సామినేని ఉదయభాను తొలిసారిగా 1999లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004లో కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో దిగి విజయం సాధించారు. 2009, 2014 ఎన్నికల్లో మాత్రం ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో మాత్రంవైసిపి తరుపున పోటీ చేసి గెలిచారు. మంత్రివర్గంలో స్థానం ఆశించారు. కానీ జగన్ ఛాన్స్ ఇవ్వలేదు. ప్రభుత్వ విప్ గా మాత్రమే అవకాశం ఇచ్చారు. 2023 ఆగస్టు 25న తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడుగా నియమితులయ్యారు. ఈ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. చిరంజీవి కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉండడంతో జనసేనలో చేరతారని ప్రచారం జరుగుతోంది.

# ప్రత్యేక హోదా తుట్టను కదిపిన కేఏ పాల్.. హైకోర్టు సంచలన ఆదేశాలు




అమరావతి : ఏపీకి ప్రత్యేక హోదా అంశం మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరిగింది.పార్టీ ఇన్ పర్సన్ గా కోర్టులో పిటిషనర్ పాల్ స్వయంగా వాదనలు వినిపించారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని పార్లమెంట్ సాక్షిగా చేసిన ఆమెని గుర్తు చేశారు. కానీ ఇంతవరకు హోదా ప్రకటించలేదని.. ఏపీ ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే కేంద్రం నుంచి ఆర్థిక సహాయం, సహకారం అవసరమని కోర్టుకు వివరించారు. ఏపీ ప్రస్తుత, గత ప్రభుత్వాలు సైతం ప్రత్యేక హోదా కోరుతున్న వైనాన్ని ప్రస్తావించారు. ఈ వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నరేందర్, జస్టిస్ కిరణ్ పై తో కూడిన ధర్మాసనం కేంద్రానికి నోటీసులు జారీ చేయడం విశేషం. ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 24 కు వాయిదా వేసింది.

**పదేళ్లు అవుతున్నా అమలు లేదు**

2014లో రాష్ట్ర విభజన జరిగింది. ఉమ్మడి ఏపీ నుంచి తెలంగాణను విభజిస్తూ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించింది. ఆ సమయంలోనే ఏపీకి ప్రత్యేక హోదా ప్రకటిస్తామని అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇది జరిగి పదేళ్లు అవుతున్న ప్రత్యేక హోదా హామీ కార్యరూపం దాల్చలేదు. 2014 నుంచి 2019 మధ్య రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ సమయంలో ప్రత్యేక హోదా సాధ్యం కాలేదు. దానినే ప్రచార అస్త్రంగా వాడుకొని 2019 ఎన్నికల్లో వైసిపి గెలుచుకుంది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక హోదా అంశాన్ని మరిచిపోయింది.


**కేంద్రానికి నోటీసులు**

ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. ఎన్డీఏలో టీడీపీ కీలక భాగస్వామి అయింది. కానీ ప్రత్యేక హోదా అంశం మరుగున పడిపోయింది. ఈ నేపథ్యంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో న్యాయస్థానం స్పందించింది. పూర్తి వివరాలు సమర్పించాలంటూ కేంద్ర హోం, ఆర్థిక శాఖల కార్యదర్శులు, నీతి అయోగ్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి నోటీసులు పంపించింది. ఇప్పటికే ప్రత్యేక హోదా అంశంపై కొన్ని పిటిషన్లు దాఖలయ్యాయని.. వాటితో పాటు కేఏ పాల్ వేసిన పిటిషన్ విచారణ చేపట్టాలని కేంద్రం తరపు న్యాయవాది కోరారు. కానీ న్యాయస్థానం మాత్రం కేంద్రానికి నోటీసులు ఇచ్చింది. విచారణను ఈ నెల 24 వాయిదా వేసింది. దీంతో ప్రత్యేక హోదా అంశం మరోసారి తెరపైకి వచ్చినట్లు అయింది.

**పాల్ గట్టి పోరాటం**

గత కొద్దిరోజులుగా కేఏ పాల్ ప్రత్యేక హోదాపై గట్టిగానే పోరాడుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశాన్ని తరచూ లేవనెత్తుతున్నారు. ఇప్పుడు న్యాయ పోరాటానికి దిగడం విశేషం. ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ అంశం వివాదంగా మారుతున్న నేపథ్యంలో.. అదే అంశం హైలెట్ అవుతుందడం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. 24 న జరిగే విచారణలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సంజాయిషీ ఇస్తుందో చూడాలి.

# కర్మ ఫలం అనుభవిస్తున్న పాకిస్తాన్.. దాయాది దేశాన్ని వెంటాడుతోన్న పాపాలు



న్యూఢిల్లీ :విద్వేషం, విభజన పునాదులపై పురుడు పోసుకున్న పాకిస్తాన్ ఇన్నేళ్లుగా చేసిన పాపాలు ఇప్పుడు పండుతున్నాయి. పొరుగు దేశం వినాశనమే తమ ఏకైక విదేశీ విధానంగా పనిచేస్తూ, భారతదేశంపై అనేక రూపాల్లో కుట్రలు చేస్తూ వచ్చిన ఆ దేశం ఇప్పుడు కర్మ ఫలం అనుభవిస్తోంది.మనం ఒకరికి మంచి చేస్తే.. మనకు కూడా మంచి ఎదురవుతుందని, చేటు చేస్తే చెడే ఎదురవుతుందని పెద్దలు చెబుతుంటారు. ఇన్నేళ్లుగా భారతదేశంపై పాకిస్తాన్ చేసిన కుట్రలకు తగిన మూల్యం ఇప్పుడు మరో రూపంలో చెల్లించుకుంటోంది. పొరుగునే ఉన్న అఫ్ఘనిస్తాన్ తరచుగా సరిహద్దుల్లో అలజడి సృష్టిస్తూ తలనొప్పులు తెచ్చిపెడుతోంది. అఫ్ఘనిస్తాన్‌ను పరిపాలిస్తున్న తాలిబన్లు పాకిస్తాన్‌లో కూడా తమ రాజ్యాన్ని విస్తరించాలని చూస్తున్నారు. పాకిస్తాన్‌ను తాలిబన్ రాజ్యంగా మార్చే లక్ష్యంతో ఏర్పాటైన సంస్థ “తెహ్రీక్-ఏ-పాకిస్తాన్ తాలిబన్ ”కు అన్ని రకాలుగా సహకరిస్తూ పాకిస్తాన్‌ను ముప్పతిప్పలు పెడుతోంది.

**ఎల్ఓసీ మాదిరిగా డ్యూరాండ్ లైన్**

భారతదేశంతో కాశ్మీర్ విషయంలో సరిహద్దు వివాదాన్ని మొదలుపెట్టిన పాకిస్తాన్ ఇప్పటికే కాశ్మీర్‌లోని చాలా భాగాన్ని ఆక్రమించుకున్న విషయం తెలిసిందే. ఆ ప్రాంతాన్ని పాక్ ఆక్రమిత కాశ్మీర్‌గా భారతదేశం వ్యవహరిస్తూ.. ఏనాటికైనా ఆక్రమిత ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటామని చెబుతోంది. ప్రస్తుతానికి కాశ్మీర్‌లో ఉన్న తాత్కాలిక సరిహద్దును లైన్ ఆఫ్ కంట్రోల్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ తాత్కాలిక సరిహద్దుకు అవతలి వైపున పాక్ ఆక్రమిత కాశ్మీర్, ఇటు వైపున భారతదేశంలోని అంతర్భాగమైన కాశ్మీర్ ఉన్నాయి. ఇదెలా ఉంటే.. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ మధ్య సరికొత్తగా సరిహద్దు వివాదం నెలకొంది. పాకిస్తాన్ అవిభాజ్య భారతదేశంలో అంతర్భాగంగా ఉన్న సమయంలోనే, బ్రిటీష్ పాలనలో 1893లో అఫ్ఘనిస్తాన్‌తో సరిహద్దును నిర్ణయించారు. ఆ సరిహద్దును ‘డ్యూరాండ్ లైన్’గా వ్యవహరిస్తున్నారు. అఫ్ఘనిస్తాన్‌లో ప్రజాస్వామ్య పాలన ఉన్న సమయంలో ఎప్పుడూ ఈ సరిహద్దుపై పెద్దగా వివాదం లేదు. అయితే 2021లో అఫ్ఘనిస్తాన్‌ను తాలిబాన్లు తిరిగి హస్తగతం చేసుకున్న తర్వాత డ్యూరాండ్ లైన్‌ను తాము ఒప్పుకోబోమంటూ ప్రకటించారు. కేవలం ప్రకటనతోనే సరిపెట్టకుండా.. డ్యూరాండ్ లైన్ వెంట కొత్త సైనిక పోస్టులను నిర్మించారు. ఎల్వోసీ వెంట పాకిస్తాన్ సైనిక పోస్టులు ఏర్పాటు చేసి తరచుగా కాల్పులతో కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న తరహాలోనే డ్యూరాండ్ లైన్ వెంట తాలిబాన్ సైనిక బలగాలు తరచుగా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాయి. పాకిస్తాన్ బలగాలకు ఆస్తి, ప్రాణనష్టాన్ని కల్గిస్తున్నాయి.గత కొన్ని రోజులుగా తాలిబన్లు, పాకిస్థాన్ మధ్య ఘర్షణలు తీవ్రమయ్యాయి. తాజాగా జరిగిన సరిహద్దు కాల్పుల్లో సుమారు 8 మంది తాలిబాన్లు మరణించారు. మరో 16 మంది గాయపడ్డారు. ఈ కాల్పుల్లో ఆఫ్ఘన్ తాలిబాన్‌కు చెందిన ఇద్దరు ప్రముఖ కమాండర్లు ఖలీల్ మరియు జాన్ మహ్మద్ మరణించారని పాకిస్తాన్ చెబుతోంది. డ్యూరాండ్ లైన్‌లో ఇటీవల జరిగిన హింసలో పాకిస్తాన్ ఆర్మీ కమాండర్ ముహమ్మద్ అలీ మరణించగా, మరో ముగ్గురు సైనికులు గాయపడ్డారు.


**ఇక్కడ లష్కర్, జైష్.. అక్కడ టీటీపీ**

భారత్ విషయంలో పాకిస్తాన్ సరిహద్దు కవ్వింపులతోనే సరిపెట్టలేదు. మతం ఆధారంగా చేసుకుని భారత్‌లో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. చేస్తూనే ఉంది. భారత్‌లో భారీ ప్రాణనష్టం కల్గించే ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడింది, ఇప్పటికీ కుట్రలు చేస్తూనే ఉంది. లష్కర్-ఏ-తోయిబా , జైష్-ఏ-మొహ్మద్ సహా అనేక ఉగ్రవాద సంస్థలను పెంచి, పోషించి భారత్‌లో విధ్వంసాలకు ప్రయత్నాలు సాగిస్తూనే ఉంది. ముంబై నగరంపై సాయుధులైన పాకిస్థానీ ఉగ్రవాదులు జరిపిన దాడిని యావత్ ప్రపంచం చూడగా.. అజ్మల్ కసబ్‌ను ప్రాణాలతో పట్టుకుని పాకిస్తాన్ కుట్రను భారతదేశం ప్రపంచానికి చూపించింది. ఈ పాపాలకు ప్రతిఫలం ఇప్పుడు అనుభవిస్తోంది. ఓవైపు తెహ్రీక్-ఏ-తాలిబాన్ పాకిస్తాన్ పాకిస్తాన్‌లో అంతర్గతంగా విధ్వంసాలు,

# దొంగతానికి వచ్చి కరెంట్ షాక్‌తో ఇద్దరు మృతి..

హైదరాబాద్ : మహబూబ్ నగర్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. దొంగతనానికి వచ్చిన ఇద్దరు దొంగలు అనుకోకుండా కరెంట్ షాక్ బారిన పడి మృతి చెందారు. ఈ ఘటన మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలం బోయిన్ పల్లిలో గ్రామంలో బుధవారం తెల్లవారు జామున చోటుచేసుకున్నట్లు సమాచారం.అయితే, గత కొంత కాలంగా బోయినపల్లి గ్రామంలోని సోలాల్ ప్లాంటో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి.ఈ క్రమంలోనే సోలార్ ప్లాంట్ నిర్వాహకులు దొంతతనాలను అరికట్టే క్రమంలో చుట్టూ విద్యుత్ కంచెలను ఏర్పాటు చేశారు. అయితే, దొంగలు చాకచక్యంగా మొదటి కంచెను విజయవంతంగా కట్ చేసి రెండో కంచెను ధ్వంసం చేసే క్రమంలో కరెంట్ షాక్ కొట్టి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. అయితే, వారి మృతదేహాలను గమనించిన స్థానికులు పోలీసులకు సమా చారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న వారు దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు.

# వైఎస్ జగన్‌కు హైకోర్టులో బిగ్ రిలీఫ్...ఇక ఐదేళ్లపాటు నో ప్రాబ్లమ్



అమరావతి : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు హైకోర్టులో బిగ్ రిలీఫ్ దక్కింది. పాస్‌పోర్ట్ కేసులో ఏపీ హైకోర్టు బుధవారం తీర్పును వెలువరించింది. పాస్ పోర్టును రెన్యువల్ చేయాలని ఆదేశించింది.ఐదేళ్లపాటు వైఎస్ జగన్ పాస్‌పోర్టును రెన్యువల్ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వైఎస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు ఇటీవలే సీబీఐ కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే వైఎస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి మంజూరు చేసింది. ఈ క్రమంలో వైఎస్ జగన్ జనరల్ పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయిన నేపథ్యంలో డిప్లమాటిక్ పాస్ పోర్టు రద్దు అయ్యింది. ఈ క్రమంలో జనరల్ పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ పాస్ పోర్టు ఇచ్చేందుకు కోర్టు నుంచి ఎన్‌వోసీ కావాలని పాస్ పోర్టు కార్యాలయం అడగడంతో వైఎస్ జగన్ విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

**ఐదేళ్లపాటు పాస్‌పోర్టు రెన్యువల్**

విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో వైఎస్ జగన్ పాస్ పోర్టుపై వాదనలు జరిగాయి. విదేశాలకు వెళ్లేందుకు వీలుగా సాధారణ పాస్‌పోర్టు మంజూరు చేయాలని కోర్టును ఆశ్రయించారు. కేవలం ఒక సంవత్సరం చెల్లుబాటుతో కూడిన పాస్‌పోర్ట్‌ను అతనికి జారీ చేయవచ్చని తీర్పు చెప్పింది. అయితే వైఎస్ జగన్ మాత్రం తనకు అయిదేళ్లకు పాస్‌పోర్ట్ కావాలంటూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. ఈ పిటిషన్‌పై ఇరువాదనలు విన్న ధర్మాసనం వైఎస్ జగన్‌కు జనరల్ పాస్‌పోర్టు ఇవ్వాలని ఆదేశించింది. ఐదేళ్లపాటు పాస్‌పోర్టును రెన్యూవల్ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

**విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు గ్రీన్ సిగ్నల్**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు బిగ్ రిలీఫ్ దక్కింది. వైఎస్ జగన్ బ్రిటన్ వెళ్లేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు సీబీఐ కోర్టు తీర్పు వెల్లడించింది. అక్రమాస్తుల కేసులో వైఎస్ జగన్ ప్రధాన నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు అనుమతించవద్దు అని సీబీఐ కోర్టులో వాదించింది. అయితే యూకేలో చదువుతున్న కుమార్తె వద్దకు సెప్టెంబరు మొదటి వారంలో వెళ్లడానికి అనుమతించాలని సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సీబీఐ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టి.రఘురాం వాదనలు విన్నారు. ఇరువాదనలు విన్న సీబీఐ కోర్టు ప్రధాన న్యాయమూర్తి టి. రఘురాం అనుమతి మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

**సెప్టెంబర్ 3నుంచి 25 వరకు అనుమతి**

అక్రమాస్తుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. సెప్టెంబర్ 3 నుంచి 25 వరకు కుమార్తె పుట్టినరోజు కోసం యూకే వెళ్లేందుకు ఆయనకోర్టు అనుమతి కోరగా అందుకు సీబీఐ కోర్టు అంగీకారం తెలిపింది. అయితే ఈ పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు, మొబైల్ నంబర్, మెయిల్ వివరాలు కోర్టుకు, సీబీఐకి ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. అంతేకాదు వైఎస్ జగన్‌కు కొత్తకాల పరిమితితో పాస్ పోర్టు జారీ చేయాలని కూడా సీబీఐ కోర్టు ఆదేశించింది.

**అనుమతి ఇవ్వొద్దని సీబీఐ వాదనలు**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విదేశాలకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ సీబీఐ కోర్టును ఆశ్రయించారు. అక్రమాస్తుల కేసులో బెయిల్ మీద ఉన్న వైఎస్ జగన్‌కు విదేశీ పర్యటనకు కోర్టు అనుమతి తప్పనిసరి అనే సంగతి తెలిసిందే. గతంలో కూడా వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు వెళ్లేముందు కోర్టు అనుమతులు తీసుకున్నారు. తాజాగా బ్రిటన్‌కు వెళ్లేందుకు అనుమతించాలని వైఎస్ జగన్ సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబరు మొదటి వారంలో యూకేలో చదువుతున్న కుమార్తె వద్దకు వెళ్లేందుకు అనుమతించాలని కోరారు. అయితే జగన్ పిటిషన్‌ను పరిశీలించిన సీబీఐ కోర్టు.. దీనిపై సీబీఐ వివరణ కోరింది. అయితే సీబీఐ జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దు అని కోర్టును కోరిన సంగతి తెలిసిందే. తదుపరి విచారణను ఈనెల 27కు వాయిదా వేసింది. అయితే నేడు సీబీఐ కోర్టు జగన్ విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**సాధారణ పాస్ పోర్ట్ తీసుకున్న జగన్**

ఇకపోతే2019లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన డిప్లొమాటిక్ పాస్‌పోర్టును పొందారు. అయితే ఈ ఏడాది మేలో జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఓటమితో జగన్ అధికారం కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న డిప్లొమాటిక్ పాస్‌పోర్టును ఈ నెల 1వ తేదీన విజయవాడ బందరు రోడ్డులోని పాస్‌పోర్టు ఆఫీస్‌లో సమర్పించి సాధారణ పాస్‌పోర్టు తీసుకున్నారు. అయితే ఒక ఏడాదికి మాత్రమే రెన్యువల్ చేయడంతో ఐదేళ్లపాటు కావాలని హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ఐదేళ్లపాటు జనరల్ పాస్ పోర్టు రెన్యువల్ చేయాలని ఆదేశించింది.

# తెలంగాణ సీఎం రేవంత్‌తో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ భేటీ..

హైదరాబాద్ : హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి రూపాయల విరాళం అందించారు.సీఎం రేవంత్ రెడ్డికి చెక్ ను పవన్ అందజేశారు. అయితే, తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలతో తీవ్ర నష్టం వాటిల్లింది. ఇటువంటి విపత్కర పరిస్థితులలో ప్రభుత్వానికి అండగా ఉండేందుకే విరాళం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.అయితే, అంతకుముందు తెలంగాణ సీఎం సహాయానిధికి కోటి రూపాయిలు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి రూపాయిలతో పాటు ముంపుకి గురైన సుమారు నాలుగు వందల గ్రామాలకు ఒక లక్ష చెప్పున ఒక్కో పంచాయితీకి అత్యవసర నిధి కింద నాలుగు కోట్లు విరాళాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అలాగే, డిప్యూటీ సీఎం పవన్ నేతృత్వంలోని పంచాయతీరాజ్ ఉద్యోగులు వరద బాధితులకు అండగా నిలబడ్డారు. ఏపీ సీఎం సహాయనిధికి



తమ ఒక్క రోజు జీతాన్ని విరాళంగా అందించారు. పంచాయతీరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ పవన్ కళ్యాణ్ ని కలిసి 1.64 లక్షల మంది ఉద్యోగుల ఒక్క రోజు మూల వేతనం రూ. 14 కోట్లు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం రూ. 75 లక్షలు, గ్రామీణ నీటి పారుదల శాఖ ఉద్యోగులు రూ. 10 లక్షలు ఏపీ సీఎం సహాయ నిధికి అందిస్తున్నట్లు ప్రకటించాయి.

# టోల్స్ కట్టేవారికి కేంద్రం గుడ్ న్యూస్.. భారీగా తగ్గించేశారు!



అమరావతి : ఇటీవల దేశ వ్యాప్తంగా జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాల వద్ద ఇష్టానుసారంగా చార్జీలు వసూళ్లు చేస్తున్నట్లు పలు ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే.ఈ క్రమంలో రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ కొత్త టోల్ వసూళ్లు, గ్లోబల్ నావిగేషన్ శాలిటైట్ సిస్టమ్ కొత్త విధానాన్ని ప్రకటించింది. ఉపగ్రహ ఆధారిత సిస్టమ్ లో టోల్ ఫీజు వసూలు కోసం గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్), అన్ బోర్డ్ యూనిట్ (ఓబీయూ) ఉపయోగపడుతందని అంటున్నారు. ఈ వ్యవస్థ మొదట ప్రధాన రహదారులు, ఎక్స్ ప్రెస్ వేలలో అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆటోమెటిక్ నంబర్ ప్లేట్ గుర్తింపు టెక్నాలజీ వంటికి అధనంగా ఉండబోతుంది. పూర్తి వివరాల్లోకి వెళితే..జాతీయ రహదారులపై టోల్ ఫీజు వసూళ్ల విషయంపై కేంద్రం శుభవార్త తెలిపింది. ఇకపై శాటిలైట్ విధానం ద్వారా ఎలక్ట్రానిక్ టోల్ ఫీజ్ వసూలు విధానం ఖారారు చేసింది. ప్రైవేట్ వాహనాలకు 20 కిలోమీటర్ల వరకు ఎలాంటి టోల్ ట్యాక్స్ విధించకూడదని నిర్ణయించింది. ఈ మేరకు 2008 నాటి నేషనల్ హైవే ఫీజు సవరిస్తూ కొత్త విధానాన్ని మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సవరణ ప్రకారం ప్రైవేట్ వాహనదారులకు కొంత ప్రయోజనం కలుగుతుందని అంటున్నారు. బెంగుళూరు - మైసూరు పరిధిలోని ఎన్ హెచ్ - 275 పై ఈ విధానం అమలుకు సంబంధించి ప్రయోగం ఇప్పటికే విజయవంతం అయ్యింది. ఈ విధానం ప్రకారం హైవైపై మీ వాహనం 30 కిలో మీటర్లు ప్రయాణిస్తూ కేవలం 10 కిలోమీటర్లకు మాత్రమే టోల్ ఫీజ్ కడితే సరిపోతుంది.. 20 కిలోమీటర్ల పూర్తిగా ఉచితం.. ఎలాంటి ఫీజు వసూలు చేయరు. ఈ కొత్త విధానం ప్రకారం ప్రయాణించిన దూరానికి టోల్ ఫీజు కడితే సరిపోతుంది.కేంద్రం తీసుకువచ్చిన కొత్త రూల్స్ ప్రకారం.. ఇకపై టోల్ గేట్ వద్ద గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారంగా టోల్ చార్జీలు వసూలు చేసే విధానం అమల్లోకి రాబోతుంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఫాస్టాగ్, ఆటోమెటిక్ నంబర్ ప్లేట్ గుర్తింపు టెక్నాలజీ వంటి వాటికి ఇది అదనంగా ఉంటుంది. ఇకపై నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ తో యూనిట్ కలిగి ఉన్న వాహనాలు

# 'Stop Puja, sound systems five minutes before Azan, Namaz': Bangladesh Home Ministry issues decree for Hindus ahead of Durga Puja

On Tuesday (10th September), the Bangladesh Home Ministry issued a decree for the Hindu community ahead of the Durga Puja celebrations as it directed Puja committees to turn off Durga Puja rituals and sound systems five minutes before Azan and Namaz.The decree has sparked outrage with netizens dubbing it a Talibani order by the Interim Bangladeshi government for the Hindu community.As per Bangladeshi media reports, Home Affairs Adviser Lt Gen (retd) Md Jahangir Alam Chowdhury on Tuesday met with the leaders of the Bangladesh Puja Udjapan Parishad at the secretariat. In the Bangladeshi Interim government, an adviser post is equivalent to a Minister.After the meeting, the Home Affairs Adviser briefly held a press conference to address the issue of 'law and order' ahead of Durga Puja which is the largest religious festival of the Hindu community in Bangladesh. The Bangladeshi Hindus will mark Durga Puja celebrations from 9th October to 13th October. During the press conference, Home Affairs Adviser Alam Chowdhury said the puja committees have been asked to keep musical instruments and sound systems off five minutes before and during the Azan and Namaz.Claiming that the movement of the Hindu community causes problems in maintaining law and order during the Durga Puja, Chowdhu ry said, "Many Bangladeshi people travel to Indian side to celebrate Puja while Indian people used to visit our side on the occasion."Stopping the cross-border movement of Bengali Hindus for Durga Puja celebrations, he added, "I have requested everyone to organize good puja mandaps in the border areas this time so that our people don't have to go to the other side to see the Puja, and people from the other side don't have to come here."Chowdhury, however, claimed that the security of the Hindu community would be ensured from the time of the making of the idols. He said, "We have discussed how to ensure round-the-clock security at the puja mandaps. "The Home Affairs Minister mentioned that this year a total of 32, 666 puja mandaps will be erected across the country. 157 and 88 mandaps will be erected in Dhaka South City and North City Corporations respectively. Pertinently, 33, 431 Puja Mandaps were erected last year.He added that measures will be taken to facilitate the celebration of




puja without any hindrance and prevent the evil activities of miscreants. He further stated that volunteers will be recruited to ensure the security of Puja Pandals. However, these volunteers will not hail only from the Hindu community as he said that any Bangladeshi citizen would be recruited as volunteer.He said, "This year's volunteer recruitment will be different. Volunteers will be recruited from any citizen of Bangla desh. Volunteers will be given time to perform their duties. The number of volunteers should be at least two during the day and three at night. "Other persons present at the press conference include Religious Affairs Adviser AFM Khalid Hossain, senior officials of the law enforcement agencies, Bangla desh Puja Celebration Parishad President Basudev Dhar, and General Secretary Santos Sharma.


# Who Is Captain Yogesh Bairagi, BJP Pick Against Vinesh Phogat From Julana? Modi's Masterstroke Or Mistake In Haryana?



Haryana Vidhansabha Chunav 2024: The BJP has nominated Captain Yogesh Bairagi from Haryana's Julana seat. Bairagi, a 35-year-old former army officer and commercial pilot, hails from Paanju Kalan village and resides in Safidon.Bairagi plays an active role in the BJP, serving in various capacities such as state vice president of the youth wing, state co-convener of the sports cell, and a member of the state executive committee for the youth wing in Haryana. He is married, has one son, holds a Bachelor's degree, and is currently engaged in business.Bairagi served in the Indian Army as a Captain for nine years before transitioning into aviation and eventually politics. His father, Narendra Kumar, also pursued a political career and previously sought a BJP ticket.Bairagi gained attention for his involvement in relief and rescue operations during the Chennai floods and for participating in the Vande Bharat Mission during the COVID-19 pandemic.Julana, a constituency with a majority Jat population, consists of about 81,000 Jat voters, along with significant Backward Class (33,608) and Scheduled Caste (29,661) communities. In a strategic decision, the BJP has chosen to field Bairagi, a non-Jat candidate from the backward class, aiming to expand its reach across various voter groups. Now, it will be interesting to see whether fielding a non-Jat candidate against former wrestler and Congress candidate Vinesh Phogat proves to be a masterstroke by Narendra Modi-led BJP or a mistake as Phogat enjoys a sympathy factor in this election following her unexpected exit from the Paris Olympics 2024.The Julana seat has been a distant dream for Congress. In the last election, the seat was won by JJP in 2019 and the Indian National Lok Dal in 2014 and 2009. The Congress last won the seat in 2005. The BJP has also not won the seat so far.

# Uddhav Thackeray's Isolation: The BJP Factor

Uddhav Thackeray, once a stalwart in Maharashtra's politics and a pillar of the Shiv Sena, is now facing a political crisis. Questions are being raised about why his own party ousted him when the Shiv Sena had 105 seats and was in power.Even after the fall of his government due to a rebellion within the Shiv Sena, Thackeray remained adamant in his opposition to a large faction of his party, leading to the Congress and NCP being unable to save his chair.Now, unable to hold the Shiv Sena together, Thackeray is blaming the BJP for his plight. He claims that the BJP deceived and betrayed him. While this statement can be interpreted in various ways, it clearly suggests that Thackeray believes the BJP should have supported him rather than Eknath Shinde to remain the Chief Minister.When the Shiv Sena



split into two factions, the BJP allied with the Shinde group, leading to the formation of a new government. It became evident that no party could form a government in Maharashtra without the BJP's support. Thackeray's recent statement indicates that he did not give Shinde much importance because he expected support from the BJP, but the BJP did not give him any indication of this.Driven by his ambition to become the Chief Minister again, Thackeray aligned with the Congress and NCP, disregarding the Shiv Sena's principles, traditions, and ideology. However, the situation took a turn for the worse when Shinde claimed the government in alliance with the BJP.Political experts believe that by not giving Shinde due importance, Thackeray betrayed his trust, leading to his downfall. The Maha Vikas Aghadi leaders are now hesitant to support Thackeray. His faction lacks the organizational strength or the ability to lead the government. Moreover, Thackeray has closed the door to rejoining the Mahayuti (BJP-led alliance).The BJP and Shiv Sena had won 161 seats together, but today, Thackeray finds himself isolated. This is attributed to his excessive ambition to become the Chief Minister.

# CBI Flags Key Discrepancies In RG Kar Medical College Doctor's Murder Investigation

The Central Bureau of Investigation (CBI) has uncovered significant discrepancies in the investigation into the brutal rape and murder of a woman doctor from RG Kar Medical College & Hospital.These discrepancies involve critical details in the post-mortem report and the seizure list provided by the Kolkata Police, who initially handled the case before the CBI took over on the direction of the Supreme Court.Sources familiar with the investigation reveal that law enforcement must provide the forensic team with a detailed account of the victim's clothing when sending a body for post-mortem.However, the CBI has found inconsistencies between the post-mortem report and the police's seizure list.The post-mortem suggests that the victim's lower garments were missing, yet the seizure list provided by the Kolkata Police mentions the presence of jeans and lower innerwear.The CBI is now assessing whether these contradictions are due to negligence or if there is a more sinister reason behind them. Investigators are also scrutinizing several lapses in the Kolkata Police's initial handling of the case.These include the hasty cremation of the victim's body, carried out despite her parents' requests to retain it for further examination; a point recently highlighted by West Bengal Governor CV Ananda Bose.In a statement from Raj Bhavan, the Governor raised several concerns regarding the handling of the case.These include alleged delays in filing the First Information Report (FIR), potential tampering with the crime scene, misinformation given to the victim's family, and the sudden transfer of the then-principal of the college to another institution.The Governor also questioned whether these actions were part of a broader attempt to obscure critical details of the investigation.

# Sandip Ghosh deleted key data from Abhaya's phone, claims CBI



In the ongoing investigation into the rape and murder of junior doctor Abhaya at RG Kar Medical College, West Bengal, the Central Bureau of Investigation (CBI) has uncovered a shocking twist.Investigators are now focusing on the seminar hall where Abhaya's body was discovered and the unexplained actions of certain doctors present at the scene.A key focus is why Abhaya's mobile phone, found at the site, was taken to the office of then-principal Sandip Ghosh, and why crucial data from the device was deleted.According to CBI sources, several doctors were present when Abhaya's body was found, and it's been confirmed that her personal belongings, including her mobile phone, were tampered with. Investigators revealed that a doctor took her phone to Ghosh's office, raising suspicions about his involvement. Further investigation into the phone revealed that some files from Abhaya's mobile were copied to Sandip Ghosh's personal computer and transferred to an unknown number. Disturbingly, several videos and critical files had been deleted from her phone.The CBI claims this was done on Ghosh's orders, further complicating the investigation. Investigators are now questioning the motive behind tampering with the phone's data and whether the deleted content holds key evidence that could shift the direction of the case.

Dolby ATMOS

రాయల్ సినిమా

రాయల్ స్పోర్ట్స్

## దేవర సెన్సార్ రిపోర్ట్.. రన్ టైమ్ ఎక్కువే..

యంగ్ టైగర్ ఎన్టీఆర్ డ్యూయల్ రోల్ లో తెరకెక్కిన దేవర మూవీ సెప్టెంబర్ 27న థియేటర్స్ లోకి రానుంది. పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కి రెడీ అవుతోన్న ఈ మూవీ ట్రైలర్ తాజాగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ట్రైలర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఎన్టీఆర్ దేవర క్యారెక్టర్ చాలా వైలెంట్ గా ఉండబోతోందని ట్రైలర్ బట్టి అర్ధమవుతోంది. ఈ సినిమా కోసం కొరటాల శివ సరికొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేశాడు. సైఫ్ అలీఖాన్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా కనిపిస్తున్నాడు. అతని పాత్ర చాలా కూడా చాలా పవర్ ఫుల్ గా ఉండబోతోందని తెలుస్తోంది. ట్రైలర్ తో మూవీ పైన ఎక్స్ పెక్టేషన్స్ పెరిగిపోయాయి. కచ్చితంగా ఈ సినిమాతో ఎన్టీఆర్ సోలోగా పాన్ ఇండియా లెవల్ లో తన స్టామినా ప్రూవ్ చేసుకుంటాడని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత ఎన్టీఆర్ నుంచి రాబోతున్న సినిమా కావడంతో అంచనాలు హెవీగానే ఉన్నాయి. వాటిని ఏ మాత్రం తారక్ అందుకుంటాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే దేవర మూవీ సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. ఈ సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్ సెన్సార్ బోర్డు నుంచి వచ్చింది. పలు యాక్షన్ సీన్స్ లో రక్తపాతం ఎక్కువగా ఉన్నా సెన్సార్స్ కట్స్ తో గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది దేవర సినిమా నిడివి 2 గంటల 55 నిమిషాలు. అంటే దాదాపు మూడు గంటలు. లెంగ్త్ ఎక్కువైనా కూడా ప్రతి ఒక్కరిని ఎంగేజ్ చేసే విధంగా ఈ మూవీ ఉంటుందనే మాట వినిపిస్తోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. తెలుగులో ఆమెకిది డెబ్యూ మూవీ. ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, అజయ్ కీలక పాత్రలలో కనిపిస్తున్నారు. భారీ బడ్జెట్ తో యువసుధా ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. ట్రైలర్ రిలీజ్ కావడంతో ఎన్టీఆర్ తో పాటు చిత్ర యూనిట్ ప్రమోషన్స్ పై ఫోకస్ చేసింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో ఇప్పటికే సైఫ్ కరణ్ జోహార్ భాగమయ్యారు. ఆయన దగ్గరుండి హిందీ మార్కెట్ లోకి దేవర సినిమాని పంపించే బాధ్యత తీసుకున్నారు. ఎన్టీఆర్ వార్ 2 సినిమాలో నటిస్తోన్న నేపథ్యంలో హృతిక్ రోషన్ కూడా దేవర మూవీ ప్రమోషన్స్ కి వచ్చే అవకాశం ఉందనే మాట బిటౌన్ లో వినిపిస్తోంది. ఒక వేళ హృతిక్ రోషన్ వస్తే మాత్రం కచ్చితంగా బాలీవుడ్ లో దేవర సినిమాకి ప్లస్ అవుతుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఇక తెలుగులో కూడా దేవర మూవీ ప్రమోషన్స్ కోసం స్టార్ యాక్టర్స్ ని రంగంలోకి దించుతున్నట్లు తెలుస్తోంది.

## అనిరుధ్ మీద మళ్లీ అదే కంప్లైంట్



తెలుగు ప్రేక్షకులు కొన్నేళ్ల నుంచి తమిళ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పేరు చెబితే ఊగిపోతున్నారు. తన తమిళ పాటలకు స్టెప్పులేస్తూ.. తన బ్యాగ్రౌండ్ స్కోర్‌కు గూస్ బంప్స్ తెచ్చుకుంటూ అతను మన స్టార్ హీరోల సినిమాలకు పని చేస్తే బాగుంటుందని ఆశ పడుతూ వచ్చారు. గతంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మూవీ 'అజ్ఞాతవాసి'కి పని చేశాడు కానీ.. అంచనాలను అందుకోలేకపోయాడు. పైగా ఆ సినిమా కూడా డిజాస్టర్ కావడంతో తనను తప్పుబట్టడానికి ఏమీ లేకపోయింది. వర్తమానంలోకి వస్తే జూనియర్ ఎన్టీఆర్ కొత్త చిత్రం 'దేవర'కు అతనే సంగీతం అందించాడు. ఈ సినిమాకు అనిరుధ్‌నే మ్యూజిక్ డైరెక్టర్‌గా తీసుకోవాలని తారక్ అభిమానులు సోషల్ మీడియాలో ఉద్యమం చేసి మరీ కొరటాల శివను ఆ దిశగా పురిగొల్పారు. వాళ్లు కోరుకున్నట్లే అనిరుధ్ ఈ చిత్రంలోకి వచ్చాడు. కానీ అనిరుధ్ ఇప్పటిదాకా ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన మూడు పాటల విషయంలో కంప్లైంట్స్ వచ్చాయి. పాటల్లో కొత్తదనం లేదని.. తమిళంలో ఆల్రెడీ చేసిన పాటల ట్యూన్లనే ఇటు అటు తిప్పి ఇచ్చేశాడని విమర్శలు తప్పలేదు. ఈ సినిమా మొదలైన తర్వాత తమిళంలో అతను అందించిన వేరే సినిమాల పాటలు మాత్రం అదిరిపోయాయి. గత ఏడాది 'లియో'కు అదిరిపోయే మ్యూజిక్ ఇచ్చాడు. లేటెస్ట్‌గా 'వేట్టయాన్' నుంచి లాంచ్ చేసిన 'మనసిలాయో' పాట వెంటనే వైరల్ అయిపోయింది. ఈ పాటలో అనిరుధ్ మార్క్ స్పష్టంగా కనిపించింది. విడుదలైన ఒక్క రోజు లోపే ఈ పాట వైరల్ అయిపోయింది. సోషల్ మీడియాను ఊపేసింది. ఈ పాట విన్నాక.. అనిరుధ్ తమిళ సినిమాల మీద పెట్టే శ్రద్ధ తెలుగు చిత్రాల మీద పెట్టడనే చర్చ మరోసారి ఊపందుకుంది. అక్కడి సినిమాలకు ఎంతో కసరత్తు చేసి ప్రత్యేకమైన ట్యూన్లు అందించే అతను.. తెలుగు సినిమాలకు మాత్రం మొక్కుబడి, కాపీ ట్యూన్లు ఇస్తాడనే అభిప్రాయం ఇంకా బలపడేలా కనిపిస్తోంది.

# హాస్యబ్రహ్మ కొత్త రూపాలు బహు బాగున్నాయి!




హాస్య బ్రహ్మ బ్రహ్మానందం అనగానే తెలుగు ప్రేక్షకులకు ఆయన కామెడీ సన్నివేశాలు, ఫన్నీ ఎక్స్‌ప్రెషన్స్, నవ్వు తెప్పించే మీమ్స్ గుర్తుకు వస్తాయి. కానీ బ్రహ్మానందం లో అంతకు మించిన విలక్షణ నటుడు దాగి ఉన్నాడు అనే విషయం ఈ మధ్య తెలుస్తోంది. దాదాపు మూడు దశాబ్దాల పాటు బ్రహ్మానందం కామెడీని ప్రేక్షకులు ఎంజాయ్ చేశారు, ఆయనను హాస్య బ్రహ్మ అంటూ ప్రశంసించారు. కానీ ఆయనలో కమెడియన్ మాత్రమే కాకుండా గొప్ప నటుడు, పౌరాణిక పాత్రలకు సరిపోయే గొప్ప డైలాగ్ డెలవరీ చేయగల నటుడు ఉన్నాడని ఈతరం ప్రేక్షకులకు, సినీ వర్గాల వారికి అర్థం అవుతోంది. కొన్ని రోజుల క్రితం బ్రహ్మానందంను కృష్ణవంశీ దర్శకత్వంలో వచ్చిన రంగమార్తాండ సినిమాలో చూశాం. ఆ సినిమాలో చక్రపాణి పాత్రకు బ్రహ్మానందం ప్రాణం పోశారు. రంగస్థల నటుడిగా ఎమోషన్ పండిస్తూ బ్రహ్మీ చేసిన పాత్ర విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. స్క్రీన్ స్పేస్ ఎక్కువ సమయం ఉండి ఉంటే కచ్చితంగా అవార్డు కి అర్థం అనడంలో సందేహం లేదు. అలాంటి పాత్రలో మరోసారి బ్రహ్మానందం కనిపించబోతున్నారు. 'ఉత్సవం' సినిమాలో బ్రహ్మానందం మరోసారి నాటక రంగానికి చెందిన నటుడిగా కనిపించబోతున్నాడు. ఉత్సవం సినిమా కోసం బ్రహ్మానందం పౌరాణిక పాత్రలో కనిపించాడు. గతంలో సీనియర్ ఎన్టీఆర్, స్టార్ నటుడు ఎస్వీఆర్ పోషించిన పాత్ర ను ధరించి గుక్క తిప్పుకోకుండా డైలాగ్ చెప్పి సర్‌ప్రైజ్ చేశాడు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఉత్సవం సినిమా స్థాయిని పెంచే విధంగా బ్రహ్మానందం పాత్ర ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఒక్క వీడియోతో ఉత్సవం సినిమా స్థాయిని పెంచడంతో పాటు, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడంలో బ్రహ్మీ కీలక పాత్ర పోషించారు. ఈనెల 13న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఉత్సవం లో బహు రూపాలను, పలు పౌరాణిక పాత్రల్లో బ్రహ్మానందం ను చూడబోతున్నట్లు సమాచారం అందుతోంది. ఇన్నాళ్లు బ్రహ్మానందంను కేవలం కమిడియన్ గా మాత్రమే చూసిన తెలుగు ప్రేక్షకులు ఇప్పుడు పౌరాణిక పాత్రల్లో, అది భారీ డైలాగ్స్ ఉండే పాత్రల్లో కనిపించడంతో సర్‌ప్రైజ్ అవుతున్నారు. ముందు ముందు బ్రహ్మానందం చిల్లర కామెడీ పాత్రల్లో కాకుండా ఇలాంటి వెయిట్ ఉన్న పాత్రల్లో, సీరియస్ పాత్రల్లో కనిపించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# సమ్యుక్తా 'దియా' అవతారం



టాలీవుడ్‌లో స్టార్ హీరో శర్వానంద్ 37వ సినిమా ప్రస్తుతం గ్యాప్ లేకుండా షూటింగ్ జరుపుకుంటోంది. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సమర్పణలో రామబ్రహ్మం సుంకర నిర్మాణం చేస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త స్టోరీ లైన్ తో రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 'సమజవరగమన' లాంటి హాస్యప్రధానమైన చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న రామ్ అబ్బరాజు, ఈ సినిమా ద్వారా మరొక ఫన్ రైడ్‌కు సిద్ధమవుతున్నాడు. ఈ చిత్రంలో శర్వానంద్‌కు జోడీగా ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. సాక్షి వైద్య, సంయుక్త ఇందులో హీరోయిన్లుగా కనిపించనున్నారు. సంయుక్త పుట్టిన రోజు సందర్భంగా, ఆమె పాత్రకు సంబంధించి 'దియా' అనే పాత్ర పరిచయం చేస్తూ ప్రత్యేక పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో సంయుక్త సంప్రదాయ నృత్య దుస్తుల్లో, రెండు దీపాలతో తన అద్భుతమైన నర్తన శైలిని చూపిస్తూ మరింత ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ఆమె చేతిలో ఉన్న దీపాల కాంతిలో ఆమె అందం మరింత వెలుగుతుండటంతో, ఆమెకు చెందిన పాత్రపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచేలా ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో భాగమైన సాంకేతిక నిపుణుల బృందం కూడా విశేషమైనది. విశాల్ చంద్ర శేఖర్ సంగీతం సమకూరుస్తుండగా, జ్ఞాన శేఖర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. భాను బోగవరపు కథను అందించగా, నందు సవిరిగాణా డైలాగ్స్ రాశారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక, నిర్మాతల విషయానికి వస్తే అజయ్ సుంకర సహ నిర్మాతగా వ్యవహరిస్తుండగా, కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. ఈ చిత్రం కేవలం కామెడీ తో మాత్రమే కాకుండా శర్వానంద్ కేరెక్టర్‌లో ఒక న్యూ డిఫరెంట్ మూవీ అని మేకర్స్ చెబుతున్నారు. శర్వానంద్ ఫ్యాన్స్ మాత్రమే కాకుండా, సినీ ప్రేమికులు కూడా ఈ సినిమాలోని ఫన్, ఎంటర్‌టైన్‌మెంట్ కాంబినేషన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక, సంయుక్త 'దియా' పాత్రతో ఈ సినిమాలో అందమైన స్థానం సంపాదించుకోనుందని అనిపిస్తోంది. ఇండస్ట్రీలో సంయుక్త జెట్ స్పీడ్ లో క్రేజ్ అందుకుంది. విరుపాక్ష సక్సెస్ అనంతరం ఆమెకు అవకాశాలు మరింత పెరిగాయి. ఇక ప్రస్తుతం శర్వా సినిమాతో పాటు హిందీ, మలయాళంలో కూడా సినిమాలు చేస్తోంది. నిఖిల్ తో చేస్తున్న స్వయంభూ పాన్ ఇండియా ప్రాజెక్టుగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మరి ఆ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# గోపిచంద్ విశ్వం.. ఫస్ట్ సాంగ్ ఎలా ఉందంటే..



మాచో స్టార్ గోపీచంద్ శ్రీను వైట్ల కాంబినేషన్‌లో మొదటి సారి తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ సినిమా 'విశ్వం'. ఇక ఈ సినిమా మొదటి పాట 'మొరొక్కన్ మగువ' విడుదలైంది. సినిమాలో యాక్షన్, ఎమోషన్, కామెడీ అన్ని అంశాలు సమపాళ్లలో మేళవించి, ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేసేలా తెరకెక్కించారని టీజర్ ద్వారా స్పష్టమైంది. సినిమాపై మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయి. %విశ్వం చిత్రాన్ని టీజీ విశ్వ ప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మరియు వేను దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఇక సినిమాకు సంబంధించిన ఫస్ట్ సాంగ్ 'మొరొక్కన్ మగువ' ను రిలీజ్ చేశారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందించగా, ఈ పాటను పృధ్వి చంద్ర, సాహితి చాగంటి తమ గానం మరింత అందంగా ఆలపించారు. రకేందు మౌళి రాసిన ఈ పాటలో తెలుగుతో పాటు ఇంగ్లీష్ పదాలు కలగలిపి వినసొంపుగా ఉండేలా రాశారు. పాటకు అనుగుణంగా పరిణామాలు, మారే లయలు ఈ పాటను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. ఈ పాటలో గోపీచంద్, కవ్యా థాపర్ మధ్య రొమాంటిక్ కెమిస్ట్రీ చాలా బాగా కుదిరింది. ఈ ఇద్దరూ స్టైలిష్ లొకేషన్స్ లో గ్రేస్‌ఫుల్ డాన్స్ మూమెంట్స్‌తో పాటను మరింత హైలైట్ చేశారు. పాటలో చూపించిన విజువల్స్ కూడా ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. 'మొరొక్కన్ మగువ' పాట సినిమా ప్రమోషన్స్‌కు శుభారంభం అందించి, ప్రేక్షకుల్లో సినిమా మీద ఆసక్తిని మరింత పెంచింది. ఈ చిత్రానికి కెవి గుహన్ సినిమాటోగ్రఫీ అందించగా, చైతన్ భరద్వాజ్ సంగీతాన్ని అందిస్తున్నారు. శ్రీను వైట్లకు చెందిన పలు బ్లాక్‌బస్టర్ సినిమాలకు స్క్రీన్‌ప్లే రచయితగా పనిచేసిన గోపి మోహన్ ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే రాశారు. అమర్ రెడ్డి కుడుముల ఎడిటర్‌గా, కిరణ్ మానే ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. టీజర్ విడుదల తర్వాత ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఇక దసరా సందర్భంగా ఈ చిత్రం అక్టోబర్ 11న విడుదల కానుంది. మరి ఈసారి గోపిచంద్ ఏ స్థాయిలో ఎట్రాక్ట్ చేస్తాడో చూడాలి.

## అంతర్జాతీయ క్రికెట్‌లో అంత టైమ్ ఉండదు.. ఆల్‌రౌండర్‌గా వస్తా: తిలక్ వర్మ



ఐపీఎల్‌లో అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ. ముంబయి ఫ్రాంచైజీ తరఫున దూకుడుగా ఆడుతూ భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. గత పొట్టి కప్ సమయంలోనూ తిలక్‌ను తీసుకుంటారని అంచనా వేశారు. అయితే, అతడికి ఆ అవకాశం రాలేదు. తాజాగా దులీప్ ట్రోఫీలో ఇండియా %ఏ% జట్టుకు ఎంపికైనప్పటికీ.. తొలి రౌండ్‌లో ఆడలేకపోయాడు. గురువారం నుంచి రెండో రౌండ్ ప్రారంభం కానుంది. తప్పకుండా తనకు ఛాన్స్ వస్తుందని.. జాతీయ జట్టు సెలక్షన్‌కు ఇదొక మార్గమని తిలక్ వెల్లడించాడు. దేశవాళీతో పోలిస్తే అంతర్జాతీయ క్రికెట్‌లో పేస్ కాస్త ఎక్కువగా, వేగంగా ఉంటుందని వ్యాఖ్యానించాడు. బ్యాటింగ్‌పైనే కాకుండా బౌలింగ్‌లోనూ తానేంటో నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపాడు. "ఐపీఎల్ సీజన్ నుంచి దేశవాళీ క్రికెట్ వరకు నేను బౌలింగ్‌పైనా దృష్టిపెట్టా. మరీ ముఖ్యంగా ఎర్ర బంతితో తీవ్రంగా ప్రాక్టీస్ చేశా. ఆల్‌రౌండర్‌గా ఎదగాలనేది నా లక్ష్యం. సుదీర్ఘ ఫార్మాట్‌లో నాణ్యమైన ప్రదర్శన చేస్తే.. తప్పకుండా పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనూ సక్సెస్ కావడానికి వీలుంటుంది. అందుకే, ఇప్పుడు ఎక్కువగా బౌలింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నా. దులీప్ ట్రోఫీ తొలి రౌండ్‌లో ఆడే అవకాశం రాలేదు. అందుకు నిరుత్సాహపడటం లేదు. దులీప్ ట్రోఫీ భారీ టోర్నీ. జాతీయ జట్టుకు ఎంపికయ్యేందుకు ఇదో చక్కని అవకాశం. దులీప్ ట్రోఫీ కోసం నాలుగు జట్లు బరిలో నిలిచాయి. ప్రతిఒక్కరూ తమ టీమ్ గెలిచేందుకే ఆడతారు. పరిస్థితికి అనుగుణంగా మార్పులు జరుగుతుం టాయి. ఎవరైనా సరే విజయం కోసం శ్రమిస్తారు. ఇక్కడ రాణిస్తే భారత జట్టులో స్థానం దక్కించుకొనే ఛాన్స్ ఉంటుంది. అందుకే, మైదానంలోకి దిగినప్పుడు నావంతు భాగస్వామ్యం ఉండేలా చూసుకుంటా. కేవలం బ్యాటింగ్‌లోనే కాకుండా.. బౌలింగ్‌లోనూ ప్రతిభ చూపిస్తా. దేశవాళీలో మరింత సాధన చేస్తున్నా. భారత్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడేటప్పుడు ఎక్కువ పేస్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుంది. క్రీజ్‌లో కుదురుకోవడానికి సమయం ఉండదు. త్వరగా పరిస్థితులను అలవర్చుకొని ఆడాలి. దేశవాళీ కంటే వేగంగా ఆడితేనే జాతీయజట్టులో స్థానం సుస్థిరంగా ఉంటుంది. అక్కడ బౌలర్లు, బ్యాటర్లు చాలా పరిణితితో వ్యవహరిస్తారు. ఎంతో అనుభవం కలిగిన ప్లేయర్లు. పరిస్థితికి తగ్గట్టుగా మారిపోతుంటారు. వారిని ఎదుర్కొనేటప్పుడు పూర్తిస్థాయి శక్తియుక్తులను ప్రదర్శించాల్సి ఉంటుంది" అని తిలక్ వర్మ వెల్లడించాడు.

## రిషభ్ పంత్ గత ఐపీఎల్ ఆడతాడనుకోలేదు.. చాలా స్ట్రాంగ్ పర్సన్: రికీ పాంటింగ్



ఐపీఎల్‌లో దిల్లీ కోచ్‌గా వ్యవహరించిన రికీ పాంటింగ్ ఆ జట్టు కెప్టెన్, భారత క్రికెటర్ రిషభ్ పంత్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. మానసికంగా దృఢమైన వ్యక్తి అంటూ కొనియాడాడు. గత ఐపీఎల్ సీజన్‌లో పంత్ బరిలోకి దిగుతాడని అనుకోలేదని వ్యాఖ్యానించాడు. పంత్ 2022 డిసెంబర్‌లో ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. దాదాపు 15 నెలల పాటు క్రికెట్‌కు దూరంగా ఉండిపోయాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లోనే మైదానంలోకి పునరాగమనం చేశాడు. ఆ ఎడిషన్‌లో దిల్లీ కెప్టెన్‌గా 13 మ్యాచుల్లో 446 పరుగులు చేశాడు. "పంత్ పునరాగమనం అద్భుతం. ఇప్పుడు అతడి కాలును చూస్తే అతను రోడ్డు ప్రమాదానికి గురయ్యాడా? అనిపిస్తుంది. కారు ప్రమాద సమయంలో తన పరిస్థితిని ఇప్పటికీ కథలుగా చెబుతూ ఉంటాడు. శారీరకంగానే కాకుండా మానసికంగానూ పంత్ చాలా దృఢమైన వ్యక్తి. అసలు గత ఐపీఎల్ సీజన్‌లో అతడు ఆడతాడని నేను అస్సలు అనుకోలేదు. కానీ, ఐపీఎల్ 2024 ఎడిషన్ ప్రారంభానికి సంవత్సరం ముందే 'నాకేం కాలేదు. తప్పకుండా ఐపీఎల్‌లో ఆడతా. ఆందోళన పడొద్దు' అని భరోసా ఇచ్చాడు. కానీ, మేం మాత్రం అతడిని ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్ వరకు వినియోగించుకోవాలని భావించాం. కానీ, ప్రతి మ్యాచ్‌లో ఆడాడు. మా జట్టు తరఫున అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. టీ20 ప్రపంచకప్‌లోనూ పంత్ మూడో స్థానంలో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇప్పుడు మళ్లీ టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. మైదానంలో అతడి ఆటతోపాటు స్టంప్ మైకుల్లో పంత్ మాటలను వింటున్నాం. తన చుట్టుపక్కల ఉన్నవారిని ఉత్తేజపరుస్తూ ఉంటాడు. క్రికెట్‌ను అమితంగా ప్రేమించే పంత్ మ్యాచ్ విన్నర్. కేవలం కొన్ని పరుగులు చేయడమే కాకుండా.. ఎంతో ఫన్ క్రియేట్ చేస్తాడు. కానీ, ఇవేవీ తన ఇన్నింగ్స్‌పై ప్రభావం చూపించవు. ఇప్పటికే టెస్టుల్లో నాలుగైదు సెంచరీలు నమోదు చేశాడు. ధోనీ 90 టెస్టుల్లో 6 శతకాలు చేశాడు. పంత్ మాత్రం కేవలం 30ం టెస్టుల్లోనే ఐదు సెంచరీలు సాధించాడు. మైదానంలో ఫన్నీగా అనిపించినా.. అతడు చాలా సీరియస్ క్రికెటర్" అని రికీ పాంటింగ్ వెల్లడించాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com